RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బుర్ర వెంకన్న    కరీంనగర్    సంపుటి : 17    సంచిక : 96    మంగళవారం , జూలై 22 , 2025 ,    పేజీలు -20    వెల : 5/-

## విజయోత్సవ వేళ పార్లమెంట్
# సమావేశాలు

- ఉగ్రవాదం,నక్సలిజం నుంచి విముక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసం
- మైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన మిగతా 2లో...



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
# ప్రారంభం

- లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా
- రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళులర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు- లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి. ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మిగతా 2లో...

## బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు
# ముమ్మరం



- రానా,విజయ్ దేవరకొండ,ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు
- విచారణకు రావాలని ఆదేశించి ఇడి

వివరాలు 2లో

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు

వివరాలు 2లో

## లోక్‌సభలో గొంతు
# నొక్కారు

- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- ఏక పక్షంగా సమావేశాలు తీరు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి మిగతా 2లో...

## ఆపరేషన్ సిందూర్‌పై
# చర్చించాలి

- ట్రంప వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి మిగతా 2లో...

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండండి

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచికొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా మిగతా 2లో...

## రాజకీయ పోరాటాల్లో ఇడిని
# ఎందుకు లాగుతారు

- ఇవన్నీ బయట చూసుకోండి
- ముడా కేసులో ఇడిపై సుప్రీం ఆగ్రహం
- కేసును కొట్టివేస్తూ తీర్పు

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** కర్ణాటకలోని రూ.వందల కోట్ల విలువైన మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణానికి సంబంధించి.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతికి సమన్లు జారీ చేయడాన్ని క్వాష్ చేస్తూ హైకోర్టు తీసుకొన్న నిర్ణయాన్ని ఈడీ సుప్రీంలో సవాలు చేసింది. దీనిని తాజాగా అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని పేర్కొంది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించింది. దురదృష్టవశాత్తూ నాకు మహారాష్ట్రలో అనుభవం ఉంది. మేము మాట్లాడేటట్లు- ఒత్తిడి చేయొద్దు. ఒకవేళ అలాచేస్తే.. మేము ఈడీ గురించి కఠిన



విషయాలు చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండి. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారని మిగతా 2లో...

## గురుకులాల్లో
# ఫుడ్ పాయిజనింగ్‌లు

- వందమంది పిల్లలు ప్రాణాలు పోయినా లెక్కలేదు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప, రాష్ట్రంలో పరిపాలనను చక్కదిద్దడం చేతగాదా సిఎం రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో పాము కాట్లు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ లతో 100కు పైగా గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతే ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ గురుకులాల ఖ్యాతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తున నిలబెడితే.. రేవంత్ రెడ్డి అధఃపాతాళానికి దిగజార్చాడని విమర్శించారు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే మీ రాతి గుండె కరుగుతుందని ప్రశ్నించారు. మిగతా 2లో...

## పార్లమెంట్‌లో వ్యూహంపై
# మోడీ చర్చలు

- మంత్రులతో ప్రధాని సమీక్ష



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** పార్లమెంటు- సమావేశాల్లో తొలిరోజు గందరగోళ పరిస్థితి నెలకొంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదాలపై మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం నెలకొంది. మిగతా 2లో...



# తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

- విపక్షాల నిరసనల మధ్యే నేటికి వాయిదా

వివరాలు 2లో



# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

- కల్లు కాంపౌడ్‌లను ఎత్తేసే కుట్ర
- కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్
- మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వివరాలు 2లో

## హెచ్‌సిఎ అక్రమాల్లో
# కెటిఆర్, కవిత



- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# పార్లమెంట్ వర్షాకాల

మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిబంధి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు- నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కు లను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవ గానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయార న్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమ కు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెం ట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారం భమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమ యిన అనంతరం ఆపరేషన్ సిందూర్‌తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసా గాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో ప్రతిపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిప డ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేత రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అని పేర్కొన్నారు. చర్చ జరప డానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

# ఆపరేషన్ సిందూర్‌పై

గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశారు. ఈ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో జాప్యం జరగడం, ఇం-టె-లిజెన్స్ వైఫల్యం గురించి ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. మన సైన్యం ధైర్యంగా పోరాడుతోంది. కానీ, ఇటు-వంటి సంఘటనలు మన భద్రతా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్రభుత్వం మాట్లాడేందుకు సిద్ధంగా ఉందని, అన్ని వివరాలనూ దేశ ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ నేత, రాజ్యసభలో లీడర్ ఆఫ్ ది హౌస్ జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# రాజకీయ పోరాటాల్లో ఇడిని

ప్రశ్నించింది. ఈసందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని పేర్కొన్నారు. ఆ తర్వాత కోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్‌బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని పేర్కొంది. మైసూరులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని ల్యాండ్‌తో పోలిస్తే.. విజయనగరలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే విమర్శలకు కారణమైంది. ఆ తర్వాత ఆమె ఆ భూమిని సరెండర్ చేశారు. ఈక్రమంలో పార్వతికి ఈడీ జారీ చేసిన సమన్లను హైకోర్ట్ సింగిల్ బెంచ్ జడ్జి ఎం.నాగప్రసన్న క్వాష్ చేశారు. తాజాగా దీనిపైనే ఈడీ సుప్రీంలో అప్పీల్ చేసింది. ఈ వ్యవహారంపై ఇడి జోక్యంపై సుప్రీం మండిపడింది.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్‌లు

ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా, నారాయణ్ ఖేడ్, నాగల్ గిద్ద మోడల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామం గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్.. ఇలా 48 గంటల్లో జరిగిన ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలు కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనాలు అని విమర్శించారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజురోజుకీ దిగజారుతున్న గురుకులాల దీనస్థితి కనిపించడం లేదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్లు జరిగి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే మనస్సు కరగడం లేదా అని నిలదీశారు. కేసీఆర్ గుర్తులు చెరిపేయాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుండటం చారిత్రక నేరమని విమర్శించారు. సంకుచిత మనస్తత్వంతో దళిత, గిరిజన, బడుగు, మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకునే గురుకులాల ఖ్యాతికి గ్రహణం పట్టిస్తుండటం దుర్మార్గమని అన్నారు. స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, మీ మానిటరింగ్ ఏమైంది? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండి మీరు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు.



# విజయోత్సవ వేళ పార్లమెంట్

పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్ ' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి.

పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోదీ వ్యాఖ్యానించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో

భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొ చ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నా మని చెప్పారు. పోలీస్ కమిషనరే ట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి లో ఉండాలని ఆదేశించారు. హైద రాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బం దులు తలెత్తకుండా సమ న్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

**రానా,విజయ్ దేవరకొండ,ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు విచారణకు రావాలని ఆదేశించి ఇడి**



**హైదరాబాద్,జూలై21:** బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్ట్6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు.

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

**జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం**

**హైదరాబాద్,జూలై21:**

ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

# పార్లమెంట్‌లో వ్యూహంపై

ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన పార్లమెంట్ హౌస్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు- పలువురు మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ అజెండాలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. పలు కీలకమైన బిల్లును ఆమోదింపజేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ సమావేశ అజెండాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

# తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

**న్యూఢిల్లీ,జూలై21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజే వాడీవేడిగా జరిగాయి. పెహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్, ఎయిర్ ఇండియా ప్రమాదాలపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంపై నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఈ విషయంపై తర్వాత చర్చల్లో అనుమతిస్తానంటూ స్పీకర్ ఓం బిర్లా చెప్పినా.. ప్రతిక్ష ఎంపీలు ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే.. సభ ప్రారంభమైన 20 నిమిషాలకే మధ్యాహ్నం వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన మళ్లీ 2 గంటలకు.. ఆ తర్వాత 4 గంటలకు వాయిదాపడింది. ఈ అంశాలపై ప్రతిపక్షాలు పట్టువీడకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా సభను నేటికి వాయిదా వేశారు.

# హెచ్‌సిఎ అక్రమాల్లో కెటిఆర్, కవిత

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి**

**హైదరాబాద్,జూలై21:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీ-ఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి.

# లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

**కల్లు కాంపౌడ్‌లను ఎత్తేసే కుట్ర**

**కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్**

**మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాసగౌడ్**

**హైదరాబాద్,జూలై21:** కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు- కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్ని ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరిటకట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటు-న్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు.

నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు- ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు-ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# అసంపూర్తిగా నిలిచిన మార్కెట్ నిర్మాణం

- జమ్మికుంట ఇంటిగ్రేటెడ్ నాన్-వెజ్ మార్కెట్
-నిరుపయోగంగా మారిన కోట్ల నిధులు
- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వాలు.
- ప్రభుత్వం తక్షణమే స్పందించి, పూర్తిచేయాలని ప్రజల కోరిక





**జమ్మికుంట జూలై 21 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో ప్రస్తుతం మార్కెట్ ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారింది. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి మొదలుపెట్టిన ఈ నిర్మాణం అసంపూర్తిగా వదిలేయ దంతో, ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం, వ్యాపారుల ప్రయోజనార్థం ఉద్దేశించిన ఈ మార్కెట్ నిరుపయోగంగా మారడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పట్టణవాసుల డిమాండ్:ప్రస్తుత పాలకులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి, అసంపూర్తిగా ఉన్న ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరగా పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని జమ్మికుంట పట్టణవాసులు కోరుకుంటున్నారు. ఈ మార్కెట్ పూర్తి అయితే స్థానిక ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

# శిక్షణలోనే తనువు చాలించిన జవాన్

- శోకసముద్రంలో కుటుంబ సభ్యులు
- వర్తమన్నూర్ గ్రామంలో విషాద ఛాయలు







**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 21:-** ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ (ఆర్మీ జవాన్ మండలం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన నలువల ఆకాష్ ఆరు నెలల క్రితం అస్సాం రైఫిల్స్ లో జవాన్, గాఅస్సాం రిఫల్స్ ఎంపికయ్యాడు. జవాన్,గా శిక్షణ తీసుకుంటున్న క్రమంలో 20 కి.మీ.. రన్నింగ్ చేస్తుండగా ఒక్కసారి కుప్ప కూలిపోయాడు. అది గమనించిన అధికారులు ఆ యువకుడిని హుటాహుటిగా హాస్పిటల్,లు తరలించారు. రన్నింగ్ చేస్తున్న క్రమంలో ఆకాష్ డిహైడ్రేషన్,తో మృతి చెందినట్లు అధికారులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి తమ కుమారుడు అండగా నిలుచునే సమయంలోనే ఆ యువకుని మృతితో కుటుంబం శోకసముద్రంలో మునిగింది. మృతి చెందిన యువకుని మృతదేహం ఆ యువకుడి స్వగ్రామమైన వర్తమన్నూర్,కి తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందరితో కలిసి మెలిసి ఉండే ఆకాష్ మృతితో తన స్నేహితులు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. ఆకాష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



- పాలకుర్తిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి,(తెలంగాణ పత్రిక):**పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆమె చేతుల మీదుగా రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పేదల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దశాబ్దకాలంగా ఒక్క కొత్త రేషన్ కార్డుకైనా న్యాయం జరగలేదు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల భవిష్యత్తుపై దృష్టి సారించింది,అని పేర్కొన్నారు. రేషన్ కార్డు పేదల హక్కు అని స్పష్టంగా తెలియజేస్తూ ఆహార భద్రతతో పాటు ప్రభుత్వ పథకాలన్నీ ఈ కార్డుతో అందుబాటులోకి వస్తాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది,అని తెలిపారు. రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ





**మల్లాపూర్ జూలై 21 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని వి వి రావు పేట వివేకానంద విద్యాలయంలో చిన్నారులు బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోతు గోపి మాట్లాడుతూ సాధారణంగా ఈ పండుగను దేవతకు కృతజ్ఞత తెలిపే ఒక రూపంగా భావిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది అమ్మవారికి నైవేద్యం. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు.అని వివరించారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే వాహనంపై దాడికి యత్నం

**వాగ్వాదం మాత్రమే జరిగింది.**
**దాడి మాత్రం జరగలేదు.. ఏది వాస్తవం**
**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం:**
**ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి**




**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 21తెలంగాణ పత్రిక :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే వాహనంపై ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి కి యత్నించారు. మానికేశ్వర్ నగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి వస్తున్న క్రమంలో తార్నాక ఆర్టీసీ ఆసుపత్రి దాటగానే ద్విచక్ర వాహనాలపై వచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి యత్నించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక్కసారిగా వాహనాలకు అడ్డుగా వచ్చి ఆపమని దాడికి యత్నించారని,అడ్డుకోబోయిన గన్ మెన్ ల చేతిలో ఉన్న ఆయుధాలను లాక్కోవడానికి ప్రయత్నించారని ఆయన చెప్పారు. వెంటనే 100 నంబర్ కు డయల్ చేసిన కలవక పోవడంతో సమీపంలో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో చేరుకొని ఫిర్యాదు చేశాన్నారు.. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారంఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో ఎమ్మెల్యే తన కాన్వాయ్ లో మాణికేశ్వరినగర్ లోని పలహార బండి ఊరేగింపు కార్యక్రమానికి సికింద్రాబాద్ నుండి వస్తున్నారు. ఆర్టీసీ ఆసుపత్రి దాటగానే ఆరు బైకులు మీద వెళ్తున్న వ్యక్తులు ఎమ్మెల్యే కాన్వాయ్ కి సైడ్ ఇవ్వకపోవడంతో డ్రైవర్ సైరన్ హరన్ కొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనాల మీద వెళ్తున్న 16 మంది గుర్తు తెలియని వ్యక్తులు సడెన్ గా వాహనాలు ఆపి దురుసుగా ప్రవర్తిస్తూ వాగ్వాదానికి దిగారు. గన్ మెన్ ల నుండి గన్ లు లాక్కోవడానికి యత్నించారనేది అవాస్తవం. గన్ మెన్ లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నాం. అలాంటిదేమీ జరగలేదు. వారు అడికిమెట్ట వైపు వెళ్లినట్లు సమాచారం. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నాం. ఈ కాన్వాయ్ లో ఐదు,ఆరు వాహనాలలో ఎమ్మెల్యే అనుచరులు ఎప్పుడో ప్రయాణం చేస్తారు, కానీ ఒక్కళ్ళు కూడా దాడి జరిగిన సంఘటనపై ఫోటోలు గానీ వీడియోలు కానీ తీయక పోవటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది..

# జీవో నెంబర్ 49ని రద్దు చేయాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 21 (తెలంగాణ పత్రిక)** జీవో నెంబర్ 49తో ఆదివాసులు అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం జన్నారంలో సిపిఎం, సిఐటియు, అనుబంధ సంఘాల నాయకులు స్థానిక ప్రధాన రహదారిపై జీవో ప్రతులను కాల్చివేశారు. జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ నాయకులు కొండగొర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్, ఎస్కే అబ్దుల్లా, కూకట్ కారు బుచ్చయ్య,ఒడిపల్లి ప్రమీల, చంద్రమొగిలి, కోరుట్ల యశోద, ఆత్రం రవి, గుడ్ల రాజన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**:- నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్**





**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటాపురం గ్రామంలో ఎంపీటీసీ పరిధి జనరల్ బాడీ సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కందిపల్లి శంకర్ అధ్యక్షతన గోనే శంకర్ ఇంటి ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఎంపిటిసి పరిధి ఇన్చార్జ్ శానబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీర్వాదంతో పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నెమరువేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ పాఠశాలలు ప్రభుత్వ హాస్పిటల్ లో పడకల పెంపు జిల్లా ఆసుపత్రిగా ఏర్పాటు చేయడం మెడికల్ కాలేజ్ తీసుకురావడం హాస్పిటల్ లో పరీక్షలు చేయించు కోలేని వారి కొరకు ఉచిత డయాగ్నస్టిక్ సెంటర్ తీసుకురావడం మండల కేంద్రాలకు లింకు రోడ్లు వేయడం ప్రతి గ్రామంలో ఇంటర్నల్ రోడ్లు 100% నిర్మించడం రైతులకు యూరియా ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇచ్చేలా అవసరానికి పెట్టుబడి అందేలా రైతు బందు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో అందించడం చిన్న వానపడినా కొంత పంట నష్టం జరిగిన రాష్ట్రస్థాయిలో ఆ సమస్యను లేవనెత్తి రైతులకు నష్టపరిహారాన్ని అందించే వరకు నిద్రపోకుండా నర్సంపేట లోనే అందుబాటులో ఉంటూ ఎవరికి ఆపద వచ్చినా ఎల్ వో సి లు.సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి చెక్కులు పార్టీలకు అతీతంగా అందించి దళిత సమాజిక వర్గాలను కూడా అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తూ అనేక సంక్షేమ పథకాల ద్వారా నర్సంపేట ప్రాంతాన్ని ఒకే టర్మ్ ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో కరోనా వచ్చినా గాని నేను ఉన్న అంటూ రాష్ట్రంలోనే మొట్టమొదటి హోమ్ ఐసొలేషన్ సెంటర్ ఏర్పాటుచేసి కరోనా సమయంలో కూడా నర్సంపేట ప్రాంతవాసులకు సేవలందించడం జరిగింది వెంకటాపురం గ్రామం లో 100% రోడ్ల నిర్మాణం కొరకు నిధులను కేటాయించగా రోడ్ల నిర్మాణం చేపట్టడం కొరకు కాంట్రాక్టర్లకు అలాట్ మెంట్ చేసిన వెంకటాపురం నుండి తిమ్మాంపేట్ రోడ్డు. బిసి కాలనీ నుండి లక్కమారపల్లె రోడ్డు వెంకటాపురం నుండి మహ్మదాపురం రోడ్డు నిధులు ఉన్న కానీ ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించి గత 20 నెలలుగా పనులను పెండింగ్ పెట్టుకుంటూ కాంట్రాక్టు పనులు జరగకుండా మన గ్రామానికి 20 నెలల కాలవ్యవధిలో తట్టెడు మట్టి కూడా వేయకుండా మాయమాటలు చెప్పి ఆరు గ్యారంటీలు అని హామీలు ఇచ్చి అమలుపరచక పోవడం పనులు చేయకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేసుకోవడం గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణం కొరకు కొబ్బరికాయలు కొట్టి సంవత్సర కాలం నుండి పనులు చేయక మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇంతవరకు అమలు చేయక మహిళలను కూడా మోసం చేస్తూ వృద్ధులకు 4000 ఇస్తా అని ఇవ్వకుండా రైతు బందు కూడా పలు దపాలు ఇవ్వకుండా రుణమాపీ చేయకుండా మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో గ్రామంలో అభ్యర్థి గెలుపు కొరకు అందరు కంకణ బద్దులమై ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం పిఎసిఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు నాంపల్లి సుధాకర్ వ్యవసాయ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయ మోహన్ మండల నాయకులు ఊరటి రవి తాళ్లపల్లి వీరస్వామి మాజీ సర్పంచ్ దారావత్ రాజు మాజీ ఉపసర్పంచ్ ఉరటి జయపాల్ రెడ్డి గుండెబోయిన రవి కక్కర్ల సాంబయ్య ఏడాకుల రమణ రెడ్డి దుగ్గొండి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్కటి రాజు కుమార్ గ్రామ పార్టీ సభ్యులు ఉప అధ్యక్షులు ఊరటి రామచంద్రు మంద రాజు. అదర్ సండే రాజు గోరకటి రఘుపతి కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం.

**- ఏటూరునాగారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక.**



**ఏటూరునాగారం(ములుగు) జులై21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఏటూరు నాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో తెలుగు(1), వృక్ష శాస్త్రం (1), రసాయన శాస్త్రం (1), జంతు శాస్త్రం (1), కామర్స్ (1), కంప్యూటర్ సైన్స్ (2), అర్థశాస్త్రం (1), రాజనీతి శాస్త్రం (1), బోధించడానికి గాను అతిథి అధ్యాపకులను నియమించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక తెలియజేశారు. సంబంధిత సబ్జెక్ట్ పీజీ డిగ్రీ లో జనరల్, ఓ బి సి అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్. సి, ఎస్. టి అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నవారు అర్హులు అన్నారు. పిహెచ్.డి., నెట్, సెట్, ఉన్న అభ్యర్థులకు ప్రధమప్రాధాన్యతఇస్తామన్నారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం కలిగి ఉన్నవారికి వెయిటేజ్ ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, అన్ని జిరాక్స్ కాపీలను ఈనెల 23 సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని కోరారు. డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. నియామకం కమిషనర్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి నిబంధనలను అనుసరించి జరుగుతుందని తెలిపారు.

తెలంగాణ పత్రిక తెలుగు దిన పత్రిక


## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన స్థానిక ఎమ్మెల్యే





**చర్ల జులై 21(తెలంగాణ పత్రిక)**చర్ల మండల పరిధిలో ఉన్న చిన్న మిడిసిలేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయమును, రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పల్లెలు అభివృద్ధి కోరకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ల దేవాలయంలో నిర్వహించిన బోనాల జాతర ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలతో ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకునే వేడుకలు బోనాలు అని అన్నారు. ప్రజలంతా ఎల్లమ్మ తల్లి దయతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కావడి చంద్రా రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు బల్వంత్ రెడ్డి పటేల్, సామల నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురలీ గౌడ్, నరహరి గౌడ్, నార్లకంటి నగేష్, బిక్షపతి గౌడ్, వీరా రెడ్డి, నాయకులు మధు రెడ్డి, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, శంకర్ రెడ్డి, నల్ల ప్రసాద్, నారాయణ, వేణు పాల్గొన్నారు

## బడి వద్దు జీతం ముద్దు

**ఈ పంతులమ్మ రూటె సపరేటు బడికి వెళ్ళకుండా,ఓ యువతికి ఫిక్స్ చేసింది రేటు**

**అయినా పట్టించి కోని గవర్నమెంటు**




**వాంకిడి జూలై 21 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండలం లోని గోయగాం గ్రామ పంచాయతీలో ఉన్నాచిన్న పటేల్ గూడ గిరిజన ప్రాథమిక పాఠశాలలో సర్కార్ ఉపాధ్యా యురాలు బదులు ఇంకొకరు విధులు నిర్వహిస్తున్నారు .గిరిజన ప్రాథమిక పా ఠశాలలో ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్న చాందినీ అనే ఉపాధ్యాయు రాలు తనకు బదులు ఒక యువతీకి నెలకు 5,000/- రూపాయలు చెల్లించి ,నియమించు కున్నదని స్థానికులు ఉపాధ్యాయు రాలి పై టీ.డబ్లు.డి.ఓ గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి అయిన రమాదేవికి గారికి ఫిర్యాదు చేయగా, ఉపాధ్యాయు రాలి పైవిచారణ జరిపి చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు రమాదేవి గారు హామీ ఇచ్చారు.విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ మండలం లో ఇలానే కొంతమంది ఉపాధ్యాయులు సమయ పాలన పాటించ కుండా,బడికి హాజరు కాకుండా లక్షల జీతం తీసుకుంటున్నారనిచిన్న పటేల్ గూడ చాందినీ అనే ఉపాధ్యాయురాలు కొన్ని నెలలుగా బడికి హాజరు కాకుండా, పాఠశాలలో ఆమెకు ప్రత్యామ్నాయం గా ఎవరికి గుట్టు చప్పుడు కాకుండా ఓ యువతిని పాఠశాలలో నియమించి పాఠశాలను నడిపిస్తూ,జీతం మాత్రం తీసుకుంటాన్నదని సంబంధిత పాఠశాల ఉపాధ్యాయురాలైనాజిచాందిని పై తగు విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా అధికారులకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్ గారు డిమాండ్ చేశారు..

## బీఆర్ఎస్ పార్టీ కృషి ధర్నా ఫలితమే రోడ్డు శంకుస్థాపన



**చర్ల జులై 21(తెలంగాణ పత్రిక)**చర్ల బస్టాండ్ నుండి కాలేజీ రోడ్డు అనేక గుంటలతో నిండి పోయిందని, ప్రజలు ఆ రోడ్డు పై ప్రయాణం చేయుటకు అనేక ఇబ్బందులు పడేవారని, బీఆర్ఎస్ పార్టీ మే 23 న ఆ రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారని, బీఆర్ఎస్ పార్టీ కృషి పలితమే రోడ్డు శంకుస్థాపన జరిగిందని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తెలియజేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. పాత చర్ల గాంధీ బొమ్మ నుండి శివాలయం సి సి రోడ్డు 2 నెలలకె పాడైందని, అధికారుల అలసత్వం అవినీతే కారణమని, ప్రజలు వాపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎలక్ట్రీషన్ యూనియన్ ఏర్పాటు





**వెల్గటూర్ జూలై 21(తెలంగాణ పత్రిక)** వెల్గటూర్ మండలంలో నూతనంగా ఎలక్ట్రీషన్ మరియు ప్లంబింగ్ వర్కర్స్ కిషన్ రావుపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద రుద్ర ఎలక్ట్రిషన్ మరియు ప్లంబింగ్ వెల్గటూర్ మండలం యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.రిజిస్ట్రేషన్ నంబర్: 417/2025 అధ్యక్షులు బండమీది గోపి ( వెల్గ టూర్),ఉపాధ్యక్షులు దాసరి హరీష్ (మొక్కట్రావపేట),ప్రధాన కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్ (కోటిలింగాల),సంయుక్త కార్యద్ర్శ పందిగిరి సత్తయ్య (పాషిగామ),కోశాధికారి బత్తిని భరత్ (కప్పారావుపేట),కార్యవర్గసభ్యులు పాదం రవి (స్తంభంపెల్లి),బోరే సంతోష్ (చెగ్యం)మరియు మండల ఎలక్ట్రిషన్ మరియు ప్లంబర్ సోదరులు పాల్గొనడం జరిగింది.

## బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానం జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి



**సంగారెడ్డి జిల్లా 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** సంగారెడ్డి జిల్లా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు 18 సంవత్సరాలకు కలిగినటువంటి బాల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి సోమవారం తెలిపారు. ఈనెల 31వ తేదీలోగావెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆవిష్కరణ, సృజనాత్మకత, మంచి అభ్యాసిక వాతావరణం, సంస్కృతి కకలలు, సాహసం క్రీడలు, సామాజిక సేవ, ఏదో ఒక విశ్వాసం ఉన్నటువంటి వారు చేసిన సేవకు వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఇది గమనించిన వారందరూ జూలై 31వ తేదీలోగా అప్లై చేసుకోవాలని తెలిపారు.

## ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు న్యాయం చేస్తుంది

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 21(తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 68 మంది లబ్ధిదారులకు సుమారు(34,00,000) రూపాయల చెక్కులు అందజేశామని తెలిపారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని,నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్య తరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అని అన్నారు.ఈ సందర్బంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి-నర్సింలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పద్య పఠాన పోటీలకు ఎంపిక అయిన మహేశ్వరం విద్యార్థిని

**- శుభాకాంక్షలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు స్వరూప.**



**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక** దాశరథి కృష్ణమచార్యా శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయి పద్య పఠాన పోటీలకు మండలంలోని మహేశ్వరం గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఇజ్జగిరి లేఖన ఎంపిక అయింది.నర్సంపేట మండ లంలో మొత్తం 54 మంది విద్యార్థులు పాల్గొ నగా కేవలం 4రు విద్యార్థులు మాత్రమే ఎంపిక అయ్యారు.అందులో భాగంగా మహేశ్వరం పాఠశాల విద్యార్థిని లేఖన ఎంపిక అయింది. ఎంపిక అయిన లేఖనకి ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థిని ఎంపిక అవ్వడం చాలా సంతోషంగా ఉంది అని స్వరూప తెలిపారు.

## వెల్గటూర్ వాసి గాజుల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి





**వెల్గటూర్ జూలై 21(తెలంగాణ పత్రిక)** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల స ంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బందేల ఉదయ గౌడ్,జుపకప్రవీణ్,గుమ్మలఅజయ్,గాజులసతీష్, గాజుల సుమన్, తాటి నాగరాజ్. పాల్గొన్నారు.

## నూతన ఎలక్ట్రీషన్ యూనియన్ ఏర్పాటు





**వెల్గటూర్ జూలై 21(తెలంగాణ పత్రిక** వెల్గటూర్ మండలంలో నూతనంగా ఎలక్ట్రీషన్ మరియు ప్లంబింగ్ వర్కర్స్ కిషన్ రావుపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద రుద్ర ఎలక్ట్రిషన్ మరియు ప్లంబింగ్ వెల్గటూర్ మండలం యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రిజిస్ట్రేషన్ నంబర్: 417/2025 అధ్యక్షులు బండమీది గోపి ( వెల్గటూర్),ఉపాధ్యక్షులు దాసరి హరీష్ (మొక్కట్రావపేట),ప్రధాన కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్ (కోటిలింగాల),సంయుక్త కార్యదర్శి పందిగిరి సత్తయ్య(పాషిగామ),కోశాధికారి బత్తిని భరత్(కప్పారావుపేట) ,కార్యవర్గసభ్యులు పాదం రవి (స్తంభంపెల్లి),బోరే సంతోష్ (చెగ్యం), షారుక్, గణేష్, మహేష్, చెందుమరియు మండల ఎలక్ట్రిషన్ మరియు ప్లంబర్ సోదరులు పాల్గొనడం జరిగింది.

## మహానంది అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

**- మల్లేశం యాదవ్ ను సన్మానించిన నాఫ్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 21**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్ ను న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో నాయకులతో కలిసి సోమవారం రోజున శాలువాతో ఘనంగా సన్మానించారు. మల్లేశం యాదవ్ ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నాడు. దీంతో నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.వీరివెంట సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ నాయకులు వెంకట్ యాదవ్ లక్ష్మణ్ కమలాకర్ రెడ్డి గంధ్యాడపు రాజు రత్నాకర్ సురేందర్ రెడ్డి లింగం యాదవ్ మల్లేశం యాదవ్ శేఖర్ గౌడ్ హన్మాంతరెడ్డి శ్రీమతి తదితర నాయకులు ఉన్నారు.

## వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వద్ద బోరు మోటారుకు భూమి పూజ

**కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధుల నుంచి రూ.5 లక్షల నిధుల మంజూరు**

**బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ**



**వేములవాడ, జూలై ,21, తెలంగాణ పత్రిక.** వేములవాడలోని బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వారు నిర్మిస్తున్న అన్నదాన భవనానికి కేంద్ర మంత్రి మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులతో బోరు మోటారు పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. భవన నిర్మాణానికి నిధుల అవసరం ఉండగా, బ్రాహ్మణ సత్రం సభ్యులు మరియు బీజేపీ పట్టణ శాఖ నాయకులు కలిసి బండి సంజయ్ ని కలిసిన వెంటనే ఆయన స్పందించి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్ జారీ చేశారు.అంతేకాకుండా, బోరింగ్ వేసి మోటారు అమర్చే బాధ్యతను కూడా స్వీకరించిన బండి సంజయ్ ఇచ్చిన మాట మేరకు ఈరోజు భూమి పూజ అనంతరం బోరు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ పూజా కార్యక్రమాలు నిర్వహించి, బోరింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, బ్రాహ్మణ సత్రం సభ్యులు, బీజేపీ పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు చంద్రంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ






**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 21** అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయాలైన
## గీత కార్మికుడిని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, జూలై,21, తెలంగాణ పత్రిక.** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లికి చెందిన గీత కార్మికుడు విక్కుర్తి పర్శరాములు గౌడ్ ప్రమాద వశాత్తూ తాటి చెట్టు పైనుండి పడి, కాలు ఫ్రాక్చర్ కాగా, వారిని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి. వెంట విక్కుర్తి నారాయణ, గుడిసె సదానందం, సుద్దాల బాలయ్య, మల్లేశం, నర్సయ్య, జనార్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి, సాయి గౌడ్,గుడిసె అనిల్, శ్రీను గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎగువ మానేరులో క్రికెట్ ఆడుతూ
## నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 21**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరులో క్రికెట్ ఆడుతూ బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్ మాట్లాడుతూ, ఇలాంటి కరువు పరిస్థితులు వస్తాయనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దూర దృష్టిలతో ఆలోచించి ఎలాంటి పరిస్థితుల్లో అయినా ప్రజలకు సాగునీరును త్రాగునీరు అందించుట కొరకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు లేనందున చెరువులకు కాళేశ్వరంలోని మోటార్లు ఆన్ చేసి అన్ని ప్రాజెక్టులను నింపి మల్లన్న సాగర్ ద్వారా వెంటనే ఏగువ మానేరుకు నీరును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వన్నాల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునురి రాజేందర్ మాజీ సర్పంచ్ ఏదబోయిన రాజు, సీనియర్ నాయకులు రాజబోయిన ఆంజనేయులు, గొర్రె కిషోర్, గొర్రె సుదర్శన్ గేరిగంటి సత్యం బండి రాజు లో పాల్గొన్నారు

# కనపర్తి లో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి
## రూ. 1,01,116/- అందజేసిన పాడి ఉదయ నందన్ రెడ్డి



**వీణవంక ప్రతినిధి, జులై 21( తెలంగాణ పత్రిక ).** వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవస్థానం కొరకు ఆలయ కమిటీ సభ్యులు, కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి ని మా గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మిస్తున్నాం కావున దేవాలయ నిర్మాణం కోసం మీవంతు ఆర్థిక సహాయంగా (విరాళంగా) అంద చేయాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం 1,01,116/- ఒక లక్ష వేయి నూట పదహారు రూపాయల భారీ విరాళం ను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ.. మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా మా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన విశాల హృదయం కలిగినవారు పాడి ఉదయ నందన్ రెడ్డి మా గ్రామానికి అనేక విధాలుగా ఎన్నోసార్లు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారని అని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాడి ఉదయ నందన్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ వారి ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగావీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, దేవాలయాల కమిటీ సభ్యులు పంజాల రాజు, చేతి యాదగిరి, బండారి సారయ్య, తడిగుప్పుల శ్రీనివాస్, తడి రవి, హనుమండ్ల గోపాల్ రెడ్డి, బోయిని రాజు, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్,సమిండ్ల చిట్టి, దసారపు లోకేష్, అశోక్, వంశీకృష్ణ, తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, కనపర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ లో జరిగే సన్నాహక
## సదస్సును జయప్రదం చేయండి

-ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ



**దోర్నకల్ జులై 21(తెలంగాణ పత్రిక)** ఈనెల 23వ తారీఖున మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ రోడ్ బాలాజీ గార్డెన్ లో నిర్వహించి తలపెట్టిన విహెచ్ పిఎస్,ఎంఆర్ పిఎస్ సంఘాల తోపాటు అన్ని అనుబంధ సంఘాల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల అధ్యక్షులు ఐనాల వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల, వితంతుల పెన్షన్ దారులందరికీ పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై యుద్ధం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సన్నాహక సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకారున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్ కు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి వికలాంగులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల అధ్యక్షులు ఐనాల వెంకన్న,మరిపెడ మండల వికలాంగుల సంఘము మరియు వీహెచ్పీఎస్ మరిపెడ అధ్యక్షులు బోడ ధర్మ, జాటోత్ లాలు, ఏడెల్లి వెంకన్న, భాషిపంగు బిక్షం, భాషిపంగు వెంకన్న,మరిపెడ మండల రూరల్ అధ్యక్షులు శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ప్రొఫెసర్ జయశంకర్
## విగ్రహ ఏర్పాటుకు అందరూ సహకరించాలి

నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 21**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ గద్దెను కూల్చడంపై నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు సోమవారం రోజున పత్రికా సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి గొప్ప త్యాగ మూర్తి ప్రొఫెసర్ జయశంకర్ అని గుర్తు చేశారు ఆ మహానుభావుడు విగ్రహ ఏర్పాటులో ముందుకు సాగకుండా అనేక అడ్డంకులు రావడం సిగ్గుచేటు తెలంగాణ వస్తే భావితరాల భవిష్యత్తులు మారుతాయని తాను మరణించేంతవరకు స్వరాష్ట్రం కోసం కొట్లాడినటువంటి ఒక గొప్ప వ్యక్తి విగ్రహం ఏర్పాటు కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ చేసి కార్డులు కూడా ముద్రణ చేసిన తరుణంలో ఇలాంటి సమస్యలు రావడం ఎంతో దురదృష్టకరం ఇప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కలిసి రావాలని పిలుపునిస్తూ విగ్రహ ఏర్పాటులో నేను ముందు వరుసలో ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాప గారి వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, మండల ప్రధాన కార్యదర్శి గంద్యడపు రాజు, పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట యాదవ్, సీనియర్ నాయకులు కొమ్మరిశెట్టి లక్ష్మణ్, కొలనూరి వేణు, భూపతి సురేందర్, చెవుల మల్లేశం, శేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, గోగు లింగం యాదవ్, కొత్తింటి హనుమంత రెడ్డి, నాయకులు వహీద్, యువజన నాయకులు రత్నాకర్, బండి శ్రీమతి, ధనరాజ్, దండ వేణి మీను, రాజు, శంకర్, ఆనందం తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# అమ్మ వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి.

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ సుదర్శన్ రెడ్డి నగర్ లోని విరూపాక్ష, పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన భోనాల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రణవ్ గౌడ్, బల్బిన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.బాబు గౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో పోతుగల్ లో బోర్ వేయించిన బీజేపీ నాయకులు



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11(తెలంగాణ పత్రిక)**
ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయం వద్ద ఎంపీ నిధులతో బీజేపీ నాయకులు బోర్ వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి వసతి లేక భక్తులు,గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో ఇట్టి విషయాన్నీ పోతుగల్ బిజెపి గ్రామశాఖ,గౌడ సంఘం సభ్యులతో కలిసి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వగానే వెంటనే స్పందించి సోమవారం రోజు ఎల్లమ్మ ఆలయం వద్ద బోర్ వేయించటం జరిగిందని తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి,సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షుడు సౌళ్ళ క్రాంతికుమార్ కి పోతుగల్ బిజెపి గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు అంజాగౌడ్, మండల కోశాధికారి జిల్లెల మల్లేశం,కోల కృష్ణగౌడ్,మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చీకోటి మహేష్, పోతుగల్ శక్తికేంద్రం ఇంచార్జ్ వరి వెంకటేష్,మండల కార్యదర్శి నాంపెల్లి కనుకయ్య,నర్ర ప్రశాంత్ రెడ్డి,బూత్ అధ్యక్షులు వెంకటేష్,బిక్షపతి, రాజు, గౌడ సంఘము సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోడు భూముల విషయంలో వివాదం.







- మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ సిబ్బంది పై
- తిరగబడ్డ కేశవపట్నం ముల్తానీలు
- పోలీసులపై రాళ్ల దాడికి తెగబడ్డ వైనం
- ధ్వంసమైన వాహనాలు
- గాయాలతో వెనక్కి తగ్గిన అధికారులు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 21 :-**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఆలవారం భక్తత పూలు ఉద్రిక్తత చేసుకుంది. కవ్వాల్ రిజర్వ్ నం 71, 72 కంపార్ట్ మెంట్ లో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీశాఖ అధికారు లను కేశపట్నం గ్రామస్థులు (ముల్తానీలు) అడ్డుకొని.. అటవీ శాఖ, పోలీస్ శాఖ సిబ్బందిపై రాళ్లతో దాడి చేశారు. వివరాల ప్రకారం. ఇచ్చోడ మండలం లోని కేశవపట్నంలో ఆదివారం రోజునా ఉద్రిక్తత చోటు చేసుకుంది. కవ్వాల్ రిజర్వ్ పరిధిలోని 71, 72 కంపార్ట్ మెంట్ లో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ శాఖ అధికారులను కేశపట్నం గ్రామస్థులు (ముల్తానీలు) అడ్డుకొని.. అటవీ శాఖ, పోలీస్ శాఖ సిబ్బందిపై రాళ్లతో దాడి చేశారు. శనివారం రోజున ప్లాంటేషన్ కొరకు వెళ్లిన అధికారులను కేశపట్నం మహిళలు అడ్డుకున్నారు. వెనక్కి వెళ్లకపోతే గొంతు కోసుకొని చచ్చిపోతామని బెది రించదంతో వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో ముగ్గురు మహిళలను ఇచ్చోడ పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి రాత్రి వేళ తిరిగి పంపే క్రమంలో ఇచ్చోడ పోలీస్ స్టేషన్ కు పెద్ద ఎత్తున పోడు రైతులుచేరుకొని హంగామా చేశారు. మరుసటి రోజు.. ప్లాంటేషన్ కొరకు అటవీ అధికారులు, పోలీసులు వెళ్లగా.. ఒక్క సారిగా పోడు రగడ భగ్గుమంది. పోడు వ్యవసాయదారులు రాళ్లతో దాడి చేయడంతో ప్రభుత్వ వాహనాలతో పాటు పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. ప్రతి ఏడాది ఈ పోడు రగడ ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో పరిస్థితులు అరేనా.... లేక.... ఇలానే కొనసాగేనా..భూముల విషయంలో శాశ్వత పరిష్కారం ఈ ప్రభుత్వ హయాంలో...చూపాలి..మరి..

# ప్రధాన రహదారిపై గుంతలు ద్విచక్ర
## వాహన దారులు ఇబ్బందులు



**గొల్లపల్లి జూలై 21తెలంగాణ పత్రిక** గొల్లపల్లి మండల కేంద్రంలో ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద తారోడు గుంతలుగా మారి జగిత్యాల్ నుండి ధర్మారం వెళ్లే మార్గంలోని లోని నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో అవస్థలు పడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ ఉన్న వర్షపు నీరు ఎటు వెళ్లలేక రోడ్లు చెడిపోతున్నాయి దీన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారా అని ద్విచక్ర వాహనదారులు సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి ఎమ్మెల్సీ అంజిరెడ్డి.



**సంగారెడ్డి జూలై 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** వచ్చేటటువంటి స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల నిర్వహించారు. ఎన్నికలు స్థానిక సంస్థలు మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి, అన్నిట్లోనూ బిజెపి ముందంజలో ఉండాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో రాబోయే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, విజయం కోసం చేసే కార్యచరణ పై చర్చించారు. కార్యకర్తలు ముందంజలో ఉండి పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థలలో ముందంజలో ఉండాలని అదే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేసి చూపించాలని ఆయన తెలిపారు. మేము ప్రతి విలేజ్ కి తినడానికి ముందంజలో ఉంటామని మీరు గ్రామస్థాయిలో కమిటీలు వేసుకొని ప్రతి గ్రామంలో మన యొక్క సత్తా ఏంటో చుపియాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరిఅంజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి థిస్ పాండేకొండాపురం జగన్ పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు



**తెలంగాణ పత్రిక, జులై 21 ఖమ్మం స్టాపర్/ వైరా:** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 13వ వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రంలో 30 మంది కి షుగర్ బీపీ వెయిట్ పరీక్షలు లను లయన్స్ క్లబ్బు అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కోడ్ సతీష్ కుమార్ అందించిన మెటీరియల్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించు కున్న మహిళలకు వృద్ధులకు తప్పనిసరిగా మందులు వాడాలని లయన్ ఆర్ఎంపి పూర్ణ కంటి దాసు సూచించారు షుగర్ ఎక్కువ ఉన్న వారిని డాక్టర్ సంప్రదించవలసిందిగా తగిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా వైస్ ప్రెసిడెంట్ లయన్ రంగా సత్యనారాయణ మీల్స్ ఆన్ వీల్స్ క్లబ్ సభ్యులు పుప్పాల అనంతరామయ్య పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందాం



**చారకొండ** మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని (సెలూన్) ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం చాలా బాధాకరమని నాయి బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందామని అందరూ కలిసికట్టుగా రావాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవి నాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని దుర్గామాత దేవాలయ ఆవరణంలో నాయి బ్రాహ్మణుల సంఘం మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి నాయి మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం నాటి నుంచి నేటి వరకు నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని నమ్ముకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. నాయి బ్రాహ్మణుల వృత్తిని ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి పుట్టుక నుంచి మరణించే వరకు వారి అవసరాలకు నాయి బ్రాహ్మణులు అవసరం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి ఒక జీవో విడుదల చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, రాము, పెద్ద వెంకటేష్ ఆంజనేయులు, తిరుమలేష్, కృష్ణయ్య, చిన్న వెంకటేష్, రామకృష్ణ, రమేష్, అనిల్, నిరంజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సారబుడ్ల నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన తంబూరి దయాకర్ రెడ్డి



**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** కూసుమంచి మండలంలోని గురువాయి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సారాబుడ్ల నారాయణరెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలవేసి.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది... నారాయణరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు లోటు అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీను,ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకెన వాసు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బారి శ్రీను,జనార్దన్ గౌడ్, నాగయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## ముచ్చవరం మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు (శ్రీను)ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ





**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**
కల్లూరు మండలం, ముచ్చవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వరరావు (శ్రీను) తండ్రి గంగవరపు సూర్యనారాయణ సోమవారం ఉదయం పరమపదించారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు చరవాణి ద్వారా వెంకటేశ్వరరావు (శ్రీను)ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, సూర్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# విద్యార్థుల విజయానికి క్రమశిక్షణే పునాది





### - విద్యార్థులకు కొత్తపల్లి శశాంక్ రూ 10 వేల విలువ చేసే 30 స్కూల్ బ్యాగులు పంపిణీ

**చర్ల, జూలై 21 ( తెలంగాణ పత్రిక ) :** విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు నల్గొండ జిల్లాకు చెందిన న్యాయవాది, తన స్నేహితుడు కొత్తపల్లి శశాంక్ పంపించిన రూ 10 వేల విలువ చేసే 30 స్కూల్ బ్యాగులను సంతోష్ సోమవారం విద్యార్థి నిలయంలో పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. సోమవారం నిలయంలో జరిగిన చదువులతల్లి సరస్వతీదేవి పూజ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందచేయడం సంతోషకరమని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ, వారు పఠించే సంస్కృత శ్లోకాలు అద్భుతమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణను ఇతరులు చూసి నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల గొప్పతనాన్ని తమ అడ్వకేట్స్ క్లాస్ మెట్స్ వాట్సాఫ్ గ్రూపులో పోస్ట్ చేయడంతో అనేక మంది స్పందించి విద్యార్థులకు సహాయ సహకారాలను అందచేసేందుకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. తాము చదువుకున్న రోజులలో పడ్డ కష్టాలను ఇతరులు అనుభవించకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. తాను చెప్పిన ఒక్క మాటతో స్నేహితులు ముందుకు రావడం ఇక్కడి విద్యార్థుల గొప్పతనమేనని స్పష్టం చేసారు. విద్యార్థులు కూడా దాతల నమ్మకాన్ని నిలబెట్టేలా పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను చర్ల నుండి హైకోర్టు లాయర్ గా ఎదిగానంటే దానికి చదువే కారణమన్నారు. దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టిసారించాలని కోరారు. వనవాసీ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందచేసిన సహకారాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. పేద విద్యార్థుల చదువులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు ముదరయ్య, ఉంగయ్య, రేగుంట ఆచార్యురాలు కలం జ్యోతి పాల్గొన్నారు.

# చట్టాలకు అతీతంగా వ్యవహరించే సూపర్ మ్యాన్ ఎవరు

**- అధికారులు బయట పెట్టాలి అంటున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 21**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేక్ కట్ చేశారు. మల్లికార్జున ఖర్గే నాయకత్వం వర్ధిల్లాలి రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలిఅంటూ నినాదాలు చేశారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జగిత్యాల మున్సిపాలిటీ లో15.6 కోట్లతో వివిధ వార్డుల్లో పనులు చేపట్టేందుకు స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లభిస్తుంది అని గతంలో లేఖ కూడా రాశాను.సింగిల్ ప్యాకేజ్ గా రూపొందించి పనులు చేపట్టడంతో స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లేదు.కేవలం 15 శాతం మాత్రమే బీట్ రోడ్డు తో స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్లు హాట్ మిక్స్, వెట్ మిక్స్ ప్లాంట్ ఉన్న వారు మాత్రమే పాల్గొనే అవకాశం లభించడంతోస్థానికులు కాంట్రాక్ట్ లో పాల్గొనే అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యంతరం వ్యక్తం తెలిపినం.సహజంగా టెండర్ ఫార్మాలిటీస్, అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతనే వర్క్ ఆర్డర్ జారీ చేయాలి.ఏవిధమైన టెండర్ అగ్రిమెంట్ కాలేదు,ఎటువంటి వర్క్ ఆర్డర్ లేకుండా పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు మార్కెట్ ఇస్తున్నారా,లేక కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండా పనులు చేస్తున్నారా,లేక మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు చేస్తున్నారా.ఆన్లైన్ లో ఇంజనీరింగ్ అధికారులు ధృవీకరణ లేకుండా పనులు చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తుంది.అగ్రిమెంట్ లేకుండా పనులు చేపట్టడం సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఎన్నడు చూడలేదు.గౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఎవరు,వారికి ప్రభుత్వ నిబంధనలు వర్తించవా.చట్టంలో ప్రత్యేక మినహాయింపు ఏమైనా ఇచ్చారా,ఈ సూపర్ మ్యాన్ ఎవరు.జగిత్యాల పట్టణంలో పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి.రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు వచ్చింది అనుకున్నాం.కానీ గత బీఆర్ఎస్ పాలన మున్సిపాలిటీ గానే కనపడుతోంది.ప్రత్యేక అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నియమ నిబంధనలను అనుగుణంగా పనులు జరుగుతాయి ఆశిస్తే గత బీఆర్ఎస్ పాలన కనపడుతుంది. జగిత్యాల మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో కలెక్టర్ పర్యవేక్షించాలి.జగిత్యాల జిల్లా లో ఎటువంటి అగ్రిమెంట్ లేకుండా,వర్క్ ఆర్డర్ జారీ చేయకుండా చేపడుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి లేఖ ద్వారా తీసుకెళు న్న.ఇంజనీరింగ్ అధికారులు స్పందించి, అగ్రిమెంట్ పూర్తి అయితే మీడియా ఎదుట అగ్రిమెంట్ పేపర్లు ప్రవేశపెట్టాలి. అగ్రిమెంట్ అయింది ఎప్పుడూ,వర్క్ ఆర్డర్ ఎప్పుడూ ఇచ్చారు అధికారులు చెప్పాలి.ఏ విధమైన వర్క్ ఆర్డర్ లేకుండా పనులు జరుగుతున్నాయా.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తుంటే జగిత్యాల మున్సిపాలిటీమాత్రం ప్రభుత్వం మారిన తర్వాత కూడా జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు రాకుంటే ఎలా.అగ్రిమెంట్ లేకుండా వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టవచ్చా అధికారులు చెప్పాలి.గౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఎవరు చట్టాలకు అతీతంగా వ్యవహరించే ఈ సూపర్ మ్యాన్ ఎవరు. అధికారులు బయటకు తీయాలి.కలెక్టర్ విచారణ చేపట్టాలి బాధ్యులపై చర్యలు చేపట్టాలి.కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై శాఖలో మాంత్రికుని కాపాడేది ఎవరు

**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమా!**
**- ఎవరు అండతో కార్యాలయంలో పెత్తనం !**
**-విధి నిర్వహణపై తూతూ మంత్రంగా ఎంక్వయిరీనా!**
**- విచారణ నిర్వహించిన తీరుపై ప్రశ్నిస్తే గడువు కావాలంటున్న అధికారి**
**సారు వారు విధి నిర్వహణపై శిక్ష లేనట్లేనా?**
**- జిల్లా పౌర సరఫరా శాఖలో ఉద్యోగి ఆధిపత్యం**
**- లోతుగా అధ్యాయనం చేస్తే ఇంటి దొంగలు బయటపడతారంటూ హేతువులు**





**అశ్వారావుపేట జూలై 21 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సివిల్ విభాగం నందు ఓ మాయల మాంత్రికుడు కథనంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు మాత్రం శూన్యంగా మారాయి! చేసిన తప్పును గుర్తించవలసిన అధికారులే సదరు ఉద్యోగి కాపాడుతున్నారని తేటతెల్లమవుతుంది. అవినీతి అక్రమాలు గుర్తించవలసిన ఎంక్వయిరీ అధికారి తూతూ మంత్రంగానే విచారణ సాగించి చేతులు దులుపుకోవడం గమనార్హం! అంతేకాకుండా విచారించిన ఉద్యోగి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సదర మాంత్రికుని కాపాడేది సివిల్ శాఖలో ఉన్నత స్థాయి ఉద్యోగి నా అని ప్రజలు సైతం నమ్మే విధంగా నడుచుకుంటున్నారని కలెక్టర్ కార్యాలయంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఎంక్వయిరీ చేసిన అధికారి ఎవరు ? ఆ సమయంలో తీసుకున్న జాగ్రత్తలు ఏమిటి? లేదంటే సంబంధిత సాటి ఉద్యోగి కి ప్రమోషన్ తో విధి నిర్వహణలో కొనసాగిస్తారా! అనేది సంచలనంగా మారింది! ప్రభుత్వ ఆదేశాలతో పౌర సరఫరా శాఖలో సీనియర్ అసిస్టెంట్ విధి నిర్వహణలో ఉన్న వ్యక్తికి డిప్యూటీ తాసిల్దారు పదవి ఎవరు ఇచ్చారు? అనేది అంతర్గత రహస్యంగా మారింది ? దీనికి ప్రధాన పాత్ర వహించింది సివిల్ శాఖ అధికారులేనా ! ప్రస్తుతం వారు ఎవరు కనుసైగల్లో విధి నిర్వహణలో కొనసాగిస్తున్నారో. ఎలాంటి ప్రమోషన్ లేకుండానే కింద స్థాయి నుండి పై స్థాయి అధికారంలోనికి రావడం వెనుక అంతర్గతం ఏమిటి? నేటికీ ఓ ప్రశ్న! మీడియా ప్రతినిధులు ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేయటం తో స్పందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఎంక్వయిరీ అధికారిగా సివిల్ సప్లై అధికారి డి ఎస్ ఓ రుక్మిణి నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపామని చెపితే కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా విచారణ అధికారి నడుచుకుంటున్నారని మాంత్రికుడి లెక్కలు తేల్చకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఎంక్వయిరీ చేసే అధికారులే అవినీతికి సహకరిస్తున్నారా! జిల్లాలోని ఇటువంటి పరిస్థితి ఏర్పడితే గ్రామాల్లోని సామాన్య ప్రజలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో న్యాయం జరుగుతుందా! అంటూ పలువురు మేధావులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా ఎంక్వైరీ అధికారిని మాంత్రికుడు పై విచారించిన విధానాన్ని కోరగా మాకు పది రోజులు గడువు కావాలని అది కూడా జిల్లా అధికారి ఆదేశాలు ఉంటేనే తప్ప ఇచ్చేది లేదని తేల్చి చెప్పడం వెనక ఆ మర్మం ఏమిటో ప్రజలకే తెలియాలంటే కొత్తగూడెం జిల్లా ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు.

**విచారణ కొనసాగించారా! లేక కాలయాపన చేశారా !**

అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలోని 2023. సంవత్సరంలో భూమి పంచాయతీలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం ప్రభాకర్ భూమి వివాదంలో 60 లక్షల రూపాయలను యాజమాన హక్కుల పత్రాలు ఇచ్చేందుకు ఒప్పందం కుదురుచుకోవడం వంటి విషయాలను ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి. విచారణ అధికారిగా పాల్వంచ ఆర్డీవో స్వర్ణలతను నియమించి పూర్తిస్థాయిలో విచారణ కొనసాగించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ అట్టి కేసు పెండింగ్ లోనే ఉన్నట్లు తెలుస్తుంది. జిల్లా పౌర సరఫరా విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ విధులు కొనసాగించాలని తదుపరి ఆదేశాలు జారీ చేయటంతో సదరు ఉద్యోగి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రస్తుత విచారణ అధికారి కిందిస్థాయి వద్ద విధులు నిర్వహించటంతో పౌరసరఫరా విభాగానికి బదిలీ చేయటం జరిగినప్పటికీ సదర మాయల మాంత్రికుడు తమ మాటల గారడీలతో పై స్థాయి అధికారులను తమ చెప్పు చేతల్లో మలుచుకొని ఉండటం అంతేకాకుండా విచారణ అధికారిని సైతం సివిల్ సప్లై విభాగం నందు డీ ఎస్ ఓ ని నియమించటం మాయల పకీర్ కు కలిసి వచ్చిన వరంగా మారింది. దాంతో ఎంక్వయిరీ అన్న మాట పక్కన పెట్టి రోజువారి కార్యక్రమాలను ఫకీరు చేత జరిపిస్తూ సదర్ ఎంక్వయిరీ అధికారి అంతా తాను చెప్పినట్లుగా నడుస్తుందని భావించి విచారణ సైతం చేపట్టకుండా కాలయాపన చేయటం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

**సదరు ఉద్యోగుపై విచారణ అధికారికి ఎందుకు కన్న ప్రేమ!**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఒకే విభాగంలో పనిచేస్తున్న మాయల మాంత్రికుని కాపాడేందుకు అదే శాఖకు సంబంధించిన విచారణ అధికారి సదరి ఉద్యోగపై కన్న ప్రేమ ను చూపటంతో పలు అనుమానాలకు తావిస్తున్నాయి. విచారణ అధికారికి అన్ని రకాలుగా సహకారాలు పెంచడంలో కీలక పాత్ర వహించడం వల్ల ఇటువంటి వారిపై కన్న ప్రేమను చూపుతున్నారని విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా సదరు ఉద్యోగి విచారణ అధికారికి భారీ స్థాయిలో ముడుపులు సైతం చెల్లిస్తూ కార్యాలయంలోనే చక్రం తిప్పుతూ ఆధిపత్యం చెలాయిస్తూ రాజ్యమేలటంతో సదరు ఉద్యోగపై విచారణ కొనసాగించలేము! అని భావనతోనే విచారణ అధికారి నడుచుకున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా మాయల మాంత్రికుడు పై విచారణ సైతం కొనసాగించ లేదని ఎంక్వయిరీ పత్రాలు అందించడంలో జిల్లా సివిల్ సప్లై ఉన్నత స్థాయి అధికారి పది రోజులు గడువు అడగటం దురదృష్టకరంగా మారిందని విచారణ కొనసాగిస్తే పత్రాలు తీసి ఇవ్వటంలో ఆలస్యం ఎందుకు వహిస్తున్నారో అన్న సందేహం సైతం వ్యక్తమవుతున్నాయని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విచారణ అధికారిని పై కూడా చర్యలు చేపట్టే సంబంధిత శాఖలో అనేక నిజాలు బయటపడే అవకాశం ఉందంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# పారిశుధ్యం అస్తవ్యస్త రోగాల భయం





**రహదారుల వెంట దుర్గంధం**
**ప్రతిరోజు శుభ్రం చేయని సిబ్బంది**
**అంతటా ప్రబలుతున్న దోమలు**
**సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయని ప్రజల్లో భయాందోళన**
**స్పందించని అధికారులు**

**నార్సింగి జులై 21 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శేరీపల్లి వెళ్లే రహదారిలో శిశు మందిర్ స్కూల్ సమీపంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది.స్కూల్ పక్కన చెత్త ఉంటే,అది దుర్వాసన,ఆరోగ్యం సమస్యలు,మరియు పాములు,తేళ్లు వంటి జంతువులకు ఆవాసంగా మారే ప్రమాదం ఉందినీ ముఖ్యంగా పిల్లల చుట్టూ చెత్త ఉంటే అది వారి ఆరోగ్యానికి హానికరంనీ ఆరోపిస్తున్నారు.స్థానిక నివాసులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు సంవత్సరం క్రితం ఇక్కడి మురుగు కాలువను శుభ్రం చేశారని అప్పటి నుంచి మళ్ళీ ఇప్పటి వరకు మురుగు కాలువను శుభ్ర పరచలేదని తెలిపారు.ప్రజల్లో అవగాహన లోపంతో ఎక్కడబడితే అక్కడ చెత్త పడేస్తున్నారు.దీనికి తోడు పంచాయతీ సిబ్బంది ప్రధాన రోడ్లను శుభ్రం చేస్తున్నారే తప్పితే కాలనీల్లోని వీధులు, ఖాళీ స్థలాల్లో వేస్తున్న చెత్తను పట్టించుకోవడం లేదు.దీంతో సందు రోడ్ల పక్కన,కాలనీల్లోని ఇళ్ల మధ్యన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని అన్నారు. పట్టణంలో చిత్త సేకరించకపోవడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడం వల్ల పందులు స్వైరంలా మారి దుర్వాసన దోమల బెడద పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున వర్షాకాలం అనేక వ్యాధులను ఆహ్వానిస్తుందిని గాలిలో తేమ,చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు దోమలు,బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయిని దీని ఫలితంగా వైరల్ జ్వరం,జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరి యా,టైఫాయిడ్ వంటి వ్యాధుల ప్రమాదం పెరుగుతుందినీ సంబ ంధిత అధికారులు స్పందించి ప్రతిరోజూ చెత్తను తొలగింపజేస్తూ వీధులు,రోడ్లను శు భ్రంంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రాచలం ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలలో పురుగుల అన్నం



**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** 3 రోజులుగా పురుగుల అన్నం పెడుతున్నారని, ప్రిన్సిపాల్, హాస్టల్ అధికారులుకు చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థినుల ఆవేదన ఉదయం టిఫిన్ కోసం చేసిన 80 కేజీల కిచిడీలో కూడా పురుగులు రావడంతో భోజనం చేయకుండానే తరగతి గదులకు వెళ్లి నిరసన తెలిపిన 600 మంది విద్యార్థినులు

# మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోరే రాము నియామకం

**-అభినందించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక** కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీ ఇచ్చి యువతను,నిరుద్యోగులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ0 పట్ల యువతలో,నిరుద్యోగుల లో తీవ్ర వ్యతిరేకత ఉంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువత పాత్ర కీలకంగా ఉండాలీ, ప్రజలలో చైతన్యం కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు...ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, యూత్ నాయకులు దొమ్మటి సంతోష్, గంప రామకృష్ణ పాల్గొన్నారు...

# ఆ నిధులతోనే ఈరోజు నిర్మాణ పనులు

**మున్నేరు వాగు పైన నిర్మాణం అవుతున్న చెక్ డాం బ్రిడ్జి.**
**నెరవేరతున్నా చెన్నారావుపేట ప్రజల దశాబ్దాల నాటి కల..**
**చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు..**
**ప్రత్యేక జీవో 396 20 ద్వారా 32 కోట్ల 78 లక్షల రూపాయల నిధులతో "పాకాల - మున్నేరు" వాగుపై చెక్ డ్యాం హై లెవల్ బ్రిడ్జిలను మంజూరు చేసాను**
**20 నెలలు గడిచిన మిగతా రెండు బిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం**
**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**





**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక** తిమ్మరాయినిపహాడ్ నుండి రంగాపూర్ రోడ్డుపై మున్నేరు వాగుపై రూ.7 కోట్లుతో.హైలెవల్ బ్రిడ్జి మంజూరు..(2). బొజెరువు నుండి ధర్మరావుపేట మున్నేరు వాగుపై రూ.7 కోట్లుతో హైలెవల్ బ్రిడ్జి మంజూరు..(3). చెన్నారావుపేట మండల కేంద్రం సమీపంలో మున్నేరు వాగుపై రూ.18 కోట్ల 78 లక్షలుతో.చెక్ డ్యాం కమ్ రోడ్డు బ్రిడ్జి మంజూరు..చెన్నారావుపేట మండల కేంద్రం నుండి ఖానాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు వ్యవసాయ పనుల నిమిత్తం మరియు వ్యాపార అవసరాల నిమిత్తం పనులకు వెళ్లే రైతులు రైతు కూలీలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు .ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి ఇరిగేషన్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు తీసుకు రావడం జరిగింది.,ఆ నిధులతోనే ఈ రోజు నిర్మాణం పనులు జరుగుతున్నాయి..నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సతోపాటు అన్ని అనుమతులను పూర్తి పూర్తిచేసారు.వాగు దాటే ప్రయత్నంలో వరదలో కొట్టుకుపోయి గల్లంతైన అనేక కుటుంబాలు.ఇకమీదట ఎవరూ ఇబ్బంది పడొద్దనే దృఢ సంకల్పంతో సుదీర్ఘకాలపు సమస్యకు స్వస్థి చెప్పాను.గత పాలకులకు ఎవ్వరికీ రాని ఆలోచన పచ్చని పొలాల మధ్య చెక్ డ్యామ్ హైలెవల్ బ్రిడ్జీలతో రెండు మండలాల మధ్య అనుసంధానంగా ఈ బ్రిడ్జి నిర్మాణం కానుంది.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 20 నెలలు ఆలస్యంగా పనులు ప్రారంభమవుతున్నవి. ఇప్పటికైనా పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల సుదీర్ఘకాల సమస్యను తీర్చాలని కోరుతున్నాము,రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చి 20 నెలలు గడిచినా కూడా మిగతా రెండు బ్రిడ్జిల్లా పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం.ఈ కార్యక్రమంలో... బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ,ఉపాధ్యక్షులు,మండల అధికార ప్రతినిది,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు,మండల కార్యదర్శిలు,మండల యూత్ నాయకులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం

**-డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్..44 కేసులు నమోదు**





**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 44 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 6 కార్లు, 2 ఆటోలు, 36 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రెండు నెంబర్ ప్లేట్ లేని బైక్స్, రెండు సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. కావున వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు. కార్యక్రమంలో %వాఅ% లు రవి, రాము, సాగర్, అమీర్ అలీ, వెంకటేశ్వరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు సభ

**- మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్ట్ బాబురావు**



**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** వైరాలో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు నాలుగో మహాసభను జయప్రదం చేయండి..జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబురావు. ఖమ్మం జిల్లా నియోజకవర్గ కేంద్రమైన వైరాలోని ఈ నెల 24న స్వామి అయ్యప్ప దేవాలయ సమీపంలోని శబరి గార్డెన్ లో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభను జర్నలిస్టులు యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు సోమవారం విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అనేకమైనటువంటి చర్చ కార్యక్రమాలు జరగనున్న సందర్భంగా ప్రతి ఒక్క యూనియన్ బాధ్యులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై ప్రతి ఒక్క జర్నలిస్టుని ఈ సభకు తరలించే విధంగా ముఖ్య బాధ్యులు కృషి చేయాలని ఆయన కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలువిద్య వైద్యం వివిధ రంగాలలో అవకాశాలు తదితర అంశాలపై యూనియన్ నేతలు కీలకంగా ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందని వారు తెలియజేశారు.భవిష్యత్తులో వాటిని సాధించుకునే దిశగాఅనేకమైనటువంటి పోరాటాలకు శ్రీకారం చుట్టాలనితమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునే దిశగా జర్నలిస్టులు ముందుకు సాగాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో జరగనున్నటువంటి ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక శాసనసభ్యులుమాలోత్ రాందాస్ నాయక్, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ విరావత్ అల్లి,కే రామ్ నారాయణ,తో పాటు పలువురు రాష్ట్ర యూనియన్ నేతలు జిల్లా నాయకులు జిల్లా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలకు చెందినటువంటి ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని వారు తెలియజేశారు.ఈ మహాసభను ప్రతి ఒక్క జర్నలిస్టు యూనియన్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండల కేంద్రాలు నియోజకవర్గ కేంద్రాలు జిల్లా కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా బాబురావు విజ్ఞాపన చేశారు. మహాసభలు జయప్రదం కోరుతూ మండల కేంద్రమైన కొనిజ ర్లలో యూనియన్ నాయకులు ర్యాలీ నిర్వహించడం తోపాటు ప్రధాన మండలంలోని వివిధ కేంద్రాలలోస్వాగత బ్యానర్లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.

# మండల స్థాయి వాలీబాల్ విజేతగా వెల్గటూర్ టీం





**వెల్గటూర్ జూలై 21(తెలంగాణ పత్రిక)** వెల్గటూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా వెల్గటూర్ వాలీబాల్ టీం నిలిచింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ నిర్వహించిన ఈ టోర్నీని స్థానిక ఎస్సై ఉమాసాగర్ ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. 6 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో విజేతగా నిలిచిన వెల్గటూర్ జట్టు త్వరలో ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొనున్నది.ఈ సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ,క్రీడలతో శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరం చేయడం ఉద్దేశ్యంతో ఈ టోర్నీ నిర్వహించినట్లు తెలిపారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి ఆసక్తి ఉన్న రంగంలో రాణించాలని తెలిపారు.తద్వారా మీ తల్లిదండ్రులకు,మీ ఊరికి పేరు తీసుకురావాలని అన్నారు.చెడు కార్యకలాపాలపై మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నక్క సురేష్,మూగల సంతోష్,రాజశేఖర్,మ్యకల వికాస్,ఆకుల సుమన్,పోలీసు సిబ్బంది నూనె కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మా నాయకులను విమర్శించే స్థాయి మీకు లేదు..కిషోర్ రెడ్డి

**- విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్ రెడ్డి**




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** బి ఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రజలు ఎంతో నష్టపోయారని, తమ స్థాయిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు నమ్మరని, మీ నాయకుని మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు లకు హితవుపలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు పై ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం డి.పి. పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను మరిచి కుటుంబ సభ్యులకు పదవులు ఇప్పించుకున్న ఘనత గత బి ఆర్ ఎస్ నాయకులదని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో విచక్షణ కోల్పోయి తమ నాయకుడు శ్రీశైలం గౌడ్ పై. ఫోన్ ట్యాపింగ్ తో వ్యవస్థను భ్రష్టుపట్టించిన మీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదన్నారు. పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంత్ రావుని విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి జీర్ణించుకోలేక తప్పుడు మాట్లాడుతూ పదేళఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి అధ్యక్షులు కుమార్ యాదవ్, మైనారిటీ అధ్యక్షులు అక్బర్, సాదు యాదవ్, శ్రీశైలం, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## న్యూ బోయినపల్లి లోని ఫలహారం బండి, తొట్టేలా ఊరేగింపులో పాల్గొన్న జంపన ప్రతాప్







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 21 తెలంగాణ పత్రిక** : ఆషాఢ మాస బోనాల జాతర పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఫలహారం బండ్ల, తొట్టేలాఊరేంగిపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకుల తో బాటు వయస్సుతో సంబంధం లేకుండా పెద్దలు సైతం బ్యాండు చప్పుళ్లకు ఉత్సాహంగా తీన్మార్ డ్యాన్సులు చేసారు. న్యూ బోయినపల్లి లోని జైరామ్ వ్యాయామశాల, చిన్నతోకట్ట సంజీవయ్య కాలనీ, బాపూజీ నగర్, కృష్ణారెడ్డి కాలనీ, నేతాజీ నగర ప్రాంతాల్లో ఫలహారం బండి, తొట్టేలా ఊరేగింపును కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయల్లో జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా యాదవ్, బచ్చనరాజు, దామోదర్ గౌడ్, గిరి, శశి, డి.ఎం. అశోక్, యాదయ్య, అచ్చయ్య, వరప్రసాద్, మధు, కెవిన్ అభిషేక్, సూర్య హరీష్, సామల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు..

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తెలంగాణ పత్రిక, వేములపల్లి జూలై 21:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన నీరు పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 1,76000 /- మంజూరయ్యాయి. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ వేములపల్లి గ్రామానికి చెందిన దైద రాంబాబు రూ.. 56,000, రావులపెంట గ్రామానికి చెందిన అశోక్ రూ.. 1,20,000 లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సలహాదారుడు పుట్టల కృపయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులుమంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పుట్టల శ్రీను, వేములపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి.కాంతా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల.వినోద్, సీనియర్ రిపోర్టర్ బొంగర్ల.సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : కొండేటి శ్రీను




**నిడమనూరు, జూలై 21 :** నిడమనూరు మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో అక్రమ పద్ధతిలో బిల్లులు వసూలు చేసి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని సీపీఎం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను వసూలు చేసి రెండు సంవత్సరాలకు సంబంధించి బిల్లులు చెల్లించినట్టు రసీదులు ఇచ్చారన్నారు. ఇంటి పర్మిషన్, డెత్ సర్టిఫికెట్, పంచాయతీ ట్రాక్టర్ రిపేర్, ఇంటి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఇలా ప్రతీ దాంట్లో అవినీతికి పాల్పడుతున్నట్లు తెలిపారు. వసూలు చేసిన డబ్బులను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా భాగాలు పంచుకుని ఇష్టారీతన వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ కార్మికులను దళితులనే చిన్న చూపుతో హేళన చేస్తూ మాట్లాడుతున్నట్లు తెలిపారు. వారిపై పని ఒత్తిడి పెంచుతూ మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. పంచాయతీ కార్మికుల పట్ల వివక్ష, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వసూలు చేసిన నిధులను రికవరీ చేసి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాలని వారు కోరారు. లేకుంటే జిల్లా అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ మండల కమిటీ సభ్యుడు కుంచెం శేఖర్ ఉన్నాడు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ జూలై 21 (తెలంగాణ పత్రిక)**
ఇల్లంధకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక అర్చనలు చేపించి వారు ఆయురారోగ్యాలతో మరియు మరెన్నో పదవులు పొందాలని పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కర్ణాటక రాష్ట్రంలో ఎమ్మెల్యే స్థాయి నుంచి ఒక ఎంపీగా ఒక రాజ్యసభ సభ్యుడిగా మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షునిగా తన ప్రయాణం సాగిందని కాంగ్రెస్ పార్టీ ఒక దళితుడిని ప్రతిష్టాత్మకమైన హోదాలలో నియమింపచేయడం జరిగింది అని వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీ అని తెలియజేస్తూ అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు మరియు ప్రజలకు అందిస్తున్న పథకాలు అన్నీ కూడా పేద ప్రజలకి బడుగు బలహీన వర్గాల ప్రజలకి లబ్ధి చెందే విధంగా ముందుకు వెళుతుంది యావత్ భారత దేశంలోనే కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ నాయకత్వంలో దళితులకు బహుజన వర్గాలకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకి మరియు




రైతులకి మరియు విద్యార్థులకు, యువతకు ప్రతి ఒక్క పౌరునికి లబ్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం హర్షనీయంగా పేర్కొంటూ భావితరాలకు కూడా ఇంకా మరెన్నో సేవలు చేసేలా నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడు కాంగ్రెస్ పార్టీ కి నాయకులు, కార్యకర్తలు సైనికులుగా వర్ణిస్తూ వారిని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదే అని ఖర్గే ని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో గూడపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, మంకు అయిలయ్య, మోత్కూరి శ్రీనివాస్, మురహరి రాజు, దాంసాని తిరుపతి, మూడెత్తుల మల్లేష్, గురుకుంట్ల స్వామి, మ్యాదద తిరుపతి రెడ్డి, భోగం సాయి బొమ్మ శ్రీనివాస్, మారేపల్లి వంశీ, గూడెపు ఓదెలు, రాజబాబు, రెడ్డి సారంగం, పుట్ట రాజు ,ఎండి లాల్ మొహమ్మద్, గడ్డి శ్రీనివాస్, మోటపోతుల స్వామి, ఆరే రమేష్ మూడెడ్ల రమేష్ ,తోడేటి కిషన్, బిజిగిరి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహా సభలను విజయవంతం చేయాలి

**మందమర్రి టౌన్ జులై 21 (తెలంగాణ పత్రిక )**

బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ఆగస్టు7న గోవారాష్ట్రంలో జరిగే జాతీయ ఓబీసీ 10వ మహా సభలను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ల పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. నీలకంఠేశ్వర్ రావుల ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో పోస్టర్లను రిలీజ్ చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులుఅనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ లు మాట్లాడుతూ మేమెంతో. మాకంత నినాదంతో ఒకవైపు మన హక్కుల కోసం పోరాడి విజయాలు సాధించుకుంటూనే, మరోవైపు "పాలితులుగా ఉన్నవాళ్ళం నేడు పాలకులం కావాలి" అనే ఎజెండాతో అంతిమంగా రాజకీయ అధికారాన్ని సాధించి బీసీల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ




నాయకులు తడిగొప్పుల రవిరాజా, జాడ క్రాంతి కుమార్, చెప్పాల రమేష్, కలీం, యోగానంద రావు, సంపత్, కలీల్, ఎర్రన్న, యాదగిరి, రమేష్, యూత్ నాయకులు గరిగె సుమన్, ముష్కే అఖిల్, శ్రావణ్, అర్కటి రవీందర్, అనిల్, ఒమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తా..మాజీ ఎమ్మెల్యే కందాళ.

**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**
తిరుమలయపాలెం మండలంలో కందాళ విస్తృత పర్యటన. రాజారం గ్రామం నుంచి 40కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి చేరికలు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శలు, పలకరింపులు. గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన మాజీ ఎమ్మెల్యే. చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే కంధాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం పర్యటనలో భాగంగా కందాల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రంగాపురం బాలకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించగా యువ నాయకుడు బాణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 40 మంది కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి కంధాళ సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్క పేద ప్రజలకు అండగా నేనున్నానట్టు భరోసా కల్పించారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన జక్కుల యాదగిరి కంటి ఆపరేషన్ చేసుకొని విశ్రాంతి తీసుకుండటంతో పరామర్శించారు. జూపెడ గ్రామంలో మట్టే ఉపేందర్ తండ్రి ఈదయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,





చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజారం గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిక సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందాల గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న బోడ మంచ నాయక్ దేవరం దేవేందర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కొప్పుల ఉపేందర్ రెడ్డి, కంధాళ క్రాంతి కుమార్, కోప్పుల మధుసూదన్ రెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి ఆలు దాసు ఆంజనేయులు బోడ బుజ్జి ఆలస్యం నాగేశ్వరరావు వంచర్ల సత్యనారాయణ రెడ్డి పుల్లూరు ప్రశాంత్ బానోత్ మల్లికార్జున్ బానోత్ మల్సూర్, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, ఇందుర్తి రామ్ రెడ్డి, దొడ్డ స్టాలిన్ రెడ్డి, మట్టే సందీప్, మట్టే నాగరాజు, మట్టే మహేష్, మట్టే ఉపేందర్, కనకం గురుమూర్తి, మట్టే వీరస్వామి, మట్టే సత్యం, సంపంగి గణేష్, సంపంగి శ్రీనివాస్, మట్టే రాంబాబు, బొల్లికొండ శేఖర్, బొల్లికొండ రమేష్, మట్టే సుదర్శన్, బానోత్ శ్రీనివాస్, వీరబోయిన మౌనిక శ్రీనివాస్, అన్నం లింగారెడ్డి, గుండెబోయిన గంగయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి వరిగడ్డి వీరన్న నిమ్మల హరీష్ పెద్ద గొల్ల లింగన్న పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో తహసిల్దార్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 21(తెలంగాణ పత్రిక)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ భవనం పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కుట్టు మిషన్ల పంపిణీముస్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సందీప్



కుమార్ ఝా పలువురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆద్వర్యంలో ముస్తాబాద్ లోని రైతు వేదికలో దాదాపు 28 కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ




సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు మహిళలకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలు కుట్టు మిషన్లు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్ పర్సన్ తలారి రాణి, తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఎలిగేడు, జులై21, (తెలంగాణ పత్రిక) –** 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఆత్మీయ, అనురాగాలతో ఘనంగా నిర్వహించుకున్న 1994 – 95 సంవత్సరానికి చెందిన ధూళి కట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత స్నేహితులతో కలిసి ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మేము చదువుకున్న ధూళికట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ అప్పటి ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషకరంగా ఉందని చదువుకున్న రోజుల్లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తోటి స్నేహితులను ఆత్మీయంగా ఆలింగరం చేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శంకరయ్య సార్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, మనోహర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, దత్తాత్రేయ, ఉపాధ్యాయులతో, విద్యార్థులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, లాలయ్య గౌడ్, రమేష్, కుమారస్వామి, శ్రీనివాసరావు, సత్య నారాయణ రావు, సతీష్ గౌడ్,సంపత్,తిరుపతమ్మ, మంజుల, మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# CMRF చెక్కుల పంపిణి చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి CMRF ) ద్వారా మంజూరైన చెక్కులను తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మొత్తం 77 చెక్కులు, విలువగా సుమారు రూ. 23,50,000 (ఇరవై మూడు లక్షల యాభై వేల రూపాయలు) లబ్ధిదారులకు అందజేశారు. ఈ చెక్కుల ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఆర్థికసాయం అందించబడుతుంది..ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు మంత్రివర్యులకు, తుంబూరు దయాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# దశదిన కర్మలకు ఆర్థికచేయుత....



**మణుగూరు జులై 21,తెలంగాణ పత్రిక :**మణుగూరు కు చెందిన విలేకరులు ప్రేమ్, శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు దొనికెన రాజమౌళి గత వారం రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెద్దకర్మ కార్యక్రమానికి గాను. రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో నగదు సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిల సీనియర్ నాయకురాలు ఎండీ. షబానా, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డీబోయిన రేణుక, నాంపల్లి రమణ, కన్నారపు వసంత, దేరంగుల సుజాత, భవాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆషాఢ బోనమెత్తిన ఆడబిడ్డలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 21 (తెలంగాణ పత్రిక):**ఆషాఢ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాలతో ఆడబిడ్డలు బోనమెత్తుకొని గ్రామంలో గల దేవతలకు బోనాలు సమర్పించారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో మేదర్ బజార్ నందు గల ఆడబిడ్డలు బోనాలు ఎత్తుకొని గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సాంప్రదాయ నృత్యాలతో మేళతాళాలతో వెళ్ళినారు అనంతరం వీధిలో గల ముత్యాలమ్మ దగ్గర బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జోరిగల లక్ష్మి,నరేష్, వెంకటలక్ష్మి,నవ్య, త్రివేణి,రూప, సంధ్య,నందిని,రేణుక,విజయ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**మంగపేట,జూలై 21(తెలంగాణ పత్రిక):**సోమవారం రోజునా మండల యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ తల్లి మద్దెల లక్ష్మి గత మూడు రోజుల నుండి తీవ్రమైన జ్వరం తో బాధపడుతూ ఆదివారం రాత్రి స్వర్గస్థులు అవ్వగా సోమవారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని మృతి దేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరీ అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకులు కుంజా సూర్య అదేవిధంగా బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి గత కొద్దీ కాలం నుండి జ్వరం తో బాధపడుతూ ఉండగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించి ఇదే గ్రామానికి చెందిన చీమల రామనాధం అమ్మ దశ దిన కర్మ లకు హాజరై 5000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా ఉన్నాడుగా...మన ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్..

**ఆపదలో ఉండి.. అన్నా అని పిలిస్తే చాలు... గొర్ల రాజన్న.... ఆ మండలం ఈ మండలం అనుకోను ఏ మండలమైన మన అనుకొని చేస్తా.....**






**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 21 :-**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని సొన్ పల్లి గ్రామానికి చెందిన సిందే సౌజన్య అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేక బాధపడుతుంటే పక్క మండల వారైనా వారి కష్టాలు తెలుసుకొని బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ వారికి ఎలాగైనా న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారం తో వారికి అత్యధికంగా (320000)/- అక్షరాల... మూడు లక్షల ఇరవై వేళ రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఇప్పించి వారికి అండగా నిలిచారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు లకు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత మండలం కాకపోయినా చెప్పిన వెంటనే మా పరిస్థితి తెలుసుకొని మాకు అండగా నిలిచిన ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆయనకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు.

# జిల్లా అభివృద్ధిని ఓర్వలేకనే మంత్రి సీతక్క పై విమర్శలు

**వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు**



**మంగపేట,జూలై 21(తెలంగాణ పత్రిక):**గత 10 సం.ల బి.ఆర్.యస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడ్డ ములుగు నియోజకవర్గం ములుగు జిల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీతక్క కి ప్రజల్లో వున్న జనాదరణ చూసి ఓర్వలేకనే బీ.ఆర్.ఎస్ నేతలు అనుబంధ పత్రికలు, యూ ట్యూబ్ చానళ్లు తొలి ఆదివాసి గిరిజన మహిళా మంత్రి సీతక్క పై విమర్శలు, ట్రోల్స్ చేస్తున్నారనీ మంగపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు అంతే కాకుండా బి.ఆర్.యస్ పార్టీ అధికారంలో ఉన్నా 9 సంవత్సరం అయినా అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎన్నికల ముందు హడావిడిగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారు వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ వహించి బడ్జెట్ అనుమతులు తీసుకువచ్చి, పనులు పూర్తి చేస్తుంటే ఓర్వలేక మాజీ మంత్రులు, బి.ఆర్.ఎస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారు.ములుగులో జిల్లాలో జరిగిన మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మహిళల్లో ఒకరి చెయ్యి తగిలి కూరగాయలతో పేర్చిన బతుకమ్మ భోణం యాదృచ్ఛికంగా పడిపోవడాన్ని కూడా రాజకీయంతో రాద్ధాంతం చేసి ఆపచారం జరిగింది, పాపం ఊరికే పోదు అనీ ట్రోల్స్ చేసే సన్యాసుల్లార మీ కుటుంబంలోని ఆడబిడ్డలు ఈదే విధంగా బతుకమ్మ బోణాన్ని జారవిడ్చుకుంటే ఇలాగే విమర్శిస్తారా, వారికి కూడా ఆపచారం జరిగినట్టేనా....పాపం తగిలినట్టేనా...?బిడ్డా కేటీఆర్, బి.ఆర్.యస్ నాయకుల్లారా ఇదే బలుపు మాటలతో ఆదివాసి గిరిజన బిడ్డని గౌరవించకుండా ట్రోల్స్ చేస్తాం, విమర్శిస్తాం అంటే మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో తిరగనివ్వకుండా చేస్తాం. సీతక్క డి.సి.సి అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో మా కార్యకర్తలను గెలిపించుకొని మీకు తగిన గుణపాఠం తెలియజేస్తామని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మహిళా నాయకుల పట్ల మర్యాదలతో మెదలాలని హెచ్చరిస్తున్నాము అని అన్నారు.

# అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీకి రాజీనామా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తడక వినయ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిక. కాషాయం కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన రాణా ప్రతాప్ రెడ్డి**





**నల్లబెల్లి జులై 21 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్క రాజేష్ తో పాటు 45మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరిక ఈ సందర్భంగా బీజేపీ జెండా ఆవిష్కరించి రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు పల్లెలు ఈ మాత్రం పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణం రేషన్ బియ్యం అయినా,రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా దొరకడంలోనైనా,రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలోనైనా,గ్రామాలలో శ్మశానా వాటికలు నిర్మించడంలోనైనా,పల్లె ప్రకృతివనం,డంపింగ్ యార్డులు,సీసీ రోడ్ల నిర్మాణం,వీది లైట్ల ఏర్పాటైన,పి ఎం జి ఎస్ వై .ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా అనేక రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను చేపట్టింది,ఇంకా మరెన్నో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వామే నిధులు సమకూర్చుతున్నది,మరియు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,సీనియర్ నాయకులు వల్లె పర్వతాలు ,మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్న గాంధీ-నెహ్రూ కుటుంబాల విధేయుడు ఖర్గే

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**కొత్తగూడెం ఆర్ సి జులై 21 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ గాంధీ-నెహ్రు కుటుంబానికి విధేయుడుగా ఉంటున్న మహోన్నతవ్యక్తి ఖర్గే అని,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసీసీ ) అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి మల్లిఖార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో,కేక్ కట్ చేసి, ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం, పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలోలి బర్డే కేక్ ను,కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ,కొత్వాల, మాట్లాడుతూ తొమ్మిదిసార్లు కర్ణాటక శాసనసభ్యునిగా, కేంద్ర కార్మిక, రైల్వే మంత్రిగా, లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నాయకునిగా, అనేక పదవులను చేపట్టారన్నారు. ఖర్గే నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయంలి అని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమాల్లో,కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, వై,వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కాపా శ్రీనివాసరావు, జూనియర్ గద్దర్ బాషా, మస్నా శ్రీనివాసరావు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, సమ్మిడి జనార్ధనరెడ్డి,జగన్నాథం అజిత్,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎప్పుడు మర్చిపోదు

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,ను సన్మానించిన పాల్వంచ నాయకులు**






**కొత్తగూడెం ఆర్ సి జులై 21 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నాగా సీతారాములు నియామకం ద్వారా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎన్నడు మర్చిపోదని మరోసారి రుజువు చేసినట్టు అయిందని పాల్వంచ కాంగ్రెస్ నాయకులు అన్నారు. పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో నాగా సీతారాములును పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం హర్షించతగ్గ విషయమని, 30 సంవత్సరాలనుండి పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న నాగా సీతారాములుకు పదవీ రావడం ఆనందంగా ఉందని తెలిపారు. కష్టపడే వారికి పదవులు రావడం ఎంతో సంతోషకరమని చెప్పారు. అన్ని వేళల కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా ఉండే నాగా సీతారాములు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి. నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,మహిళా సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక



## నర్సంపేట నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరి బస్సులను ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కాణిపాకం, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచల గిరి ప్రదిక్షణ, కాంచిపురం, తంజావురు నుండి విజయవాడ ద్వారా నర్సంపేట కి 5రోజుల టూర్ ప్యాకేజి కి రెండు సూపర్ లగ్జరి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నర్సంపేట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అరుణాచలం క్షేత్రానికి రెండు సూపర్ లగ్జర్ బస్సులను బుకింగ్ చేసుకోవడం చాలా సంతోషాకరమణి మిగతా నర్సంపేట ప్రాంత ప్రయాణికులు కూడా బుకింగ్ చేసుకొనే అవకాశం ఉందని ఈ టూర్ ప్యాకేజి ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సూపరెండెంట్ రంజిత్ , డిపో సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , గౌడ సంఘం ముఖ్య సభ్యులు వెంకటేశ్వర్లు, రవి, డిపో ఆఫీస్ స్టాఫ్, సూపర్ వైజర్లు, మెకానిక్ సిబ్బంది డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లికి బోనాల ఊరేగింపు

**పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.**



**సంగారెడ్డి జూలై 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి జిల్లా కంది మండలం బేగంపేట గ్రామంలోని పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో క్షేమంగా ఉండాలని అందర్నీ క్షేమంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, మరియు చింత సాయినాథ్, శ్రీ రెడ్డిలతో పాటు పాల్గొన్నారు.

## ఖాజా పాషపై దాడి పిరికితనపు చర్య

**పాత్రికేయులపై దాడులను సహించం - బీసీ మహాసభ**
**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మహాసభ నేతలు**



**షాద్‌నగర్, జూలై 21 (తెలంగాణపత్రిక):** షాద్‌నగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఖాజా పాష వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయం లో దాడికి పాల్పడిన ఘటనపై తెలం గాణ బీసీ మహాసభ తీవ్రంగా స్పందిం చింది. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేయడం పిరికితనానికి పరాకాష్టగా పేర్కొంది. మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న దాడులను ఖండించిన మహాసభ నేతలు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కే. కృష్ణాజీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్, యువత విభాగ జిల్లా అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షుడు మంగ అశోక్ తదితరులు ఖాజా పాషను కలిసి పరామర్శించారు.వారు మాట్లాడుతూ పత్రికా స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యానికి వెన్నెముక. సమాజాన్ని శుభ్రపరచాలన్న కృతనిశ్చయంతో జర్నలిస్టులు పని చేస్తున్నారు. అలాంటి వారికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ దాడి కలం మీద దాడిగా భావించాలి. జర్నలిస్టుల పట్ల దుష్ప్రవర్తనను మేము క్షమించం." అని అన్నారు.బీసీ మహాసభ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ "భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు తిరిగి జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. బాధ్యులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి" అని డిమాండ్ చేసింది.

## క్రిస్టియన్ నాయకులు ఏ జె సామ్యూల్ ను పరామర్శ

**కోదాడ నియోజకవర్గ ప్రజలు యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు డాక్టర్ వి యేసయ్య -**



**కోదాడ : జూలై 21** కోదాడ నియోజకవర్గ సీనియర్ క్రిస్టియన్ నాయకులు ఇంటర్నేషనల్ స్పీకర్ రెవరెండ్ సామ్యూల్ ఆసుపత్రిలో మేజర్ కంటి ఆపరేషన్ చేయించుకొని క్షేమంగా తిరిగి వచ్చిన శుభ సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ నాయకులు పరామర్శించారు. వారు త్వరగా కోలుకొని ప్రభు సేవలో పాల్గొనాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజారావు,వైస్ చైర్మన్ డాక్టర్ జి ఆర్ అబ్రహం, కోఆర్డినేటర్ ఎం. సుందర్రావు టౌన్ ప్రెసిడెంట్ పాస్టర్ ప్రభుదాస్ నియోజకవర్గ సెక్రెటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ కు విశేష స్పందన



**మంగపేట (ములుగు) జూలై 21(తెలంగాణ పత్రిక):** ములుగు జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ భూక్యా జంపన్న ఆధ్వర్యంలో 19వ విడత ఉచిత కంటి శిబిరం వివిధ మండలాల వారీగా అనేకమంది పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు పేద ప్రజలు విచ్చేసి ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించు కున్నారు 45 మంది కంటి ఆపరేషన్ కి ఎంపికయ్యారు జంపన్న మాట్లాడుతూ సమాజ సేవకుడిగా ప్రజా నాయకుడిగా పనిచేస్తానని అన్నారు కంటి చూపు సమస్యను పరిష్కారం నాలో కదలికలను తీసుకొచ్చింది బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం నాలో ఎంతో ఉత్తేజాన్ని నింపింది ఆ కార్యక్రమాన్ని ఆదర్శం గా తీసుకుని కంటి చూపుతో బాధపడకూడదు అని ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమాలతో మీ ముందుకు వచ్చాను అది ఎంతోమందికి కంటిచూపునిస్తుంది అని అన్నారు ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా సమాజ సేవకుడిగా ప్రజా నాయకుడిగా పని చేస్తానని వారు అన్నారు ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదంతో దేవుని దీవెనతో ములుగు నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజల సేవలు చేస్తానని అన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ...

**ప్రతి పథకానికి రేషన్ కార్డు కీలకం**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై 21:** ప్రతి పథకం అమలులో రేషన్ కార్డులు అత్యంత కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల రైతు వేదికలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... .మండలంలోని అర్హులైన 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 975 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట బస్టాండు సాధన కమిటీ సభ్యుల రిలే నిరాహార దీక్ష విరమణ

**పెట్రోల్ బంకు నిర్మాణంలో మార్పులు, బస్టాండ్ అభివృద్ధిపై ప్రజా ఆమోదయోగ్యమైన ప్రతిపాదనలు చేసిన ఎమ్మెల్యే జారే, డి.ఎం రాజ్యలక్ష్మి**





**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 21 :** దమ్మపేట మండల కేంద్రం లో గల బస్టాండ్ ముందు గత 22 రోజుల నుండి పెట్రోల్ బంకు వద్దు బస్టాండ్ ముద్దు అనే నినాదంతో రిలే నిరాహార దీక్ష చేస్తున్న దమ్మపేట పట్టణానికి చెందిన దమ్మపేట బస్టాండు సాధన కమిటీ సభ్యులు సున్నం శ్రీనివాసరావు, తంబళ్ళ రవి, ఎస్.కే వలీ, పాశం రవికుమార్ లకు సోమవారం సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బస్టాండ్ అభివృద్ధి పై చెప్పిన ప్రతిపాదనలు ప్రజా ఆమోదయోగ్యంగా ఉండడంతో పాటు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దీక్షకు ముందు ఒకసారి, దీక్షలో ఉండగా మరో మారు బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తిగా బస్సులు రాకపోకలకు అడ్డంగా ఉండడంతో నిరసన తెలియజేస్తున్న గ్రామస్తుల నుండి వివరాలు తెలుసుకొని ఆర్టీసీ అధికారులకు, కాంట్రాక్టర్ కు కూడా వివరించి పెట్రోల్ బంకు నిర్మాణం లో చిన్నపాటి మార్పులు చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ సాధన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి చేయడమే కాకుండా, భవిష్యత్ ప్రణాళికను కూడా వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఉన్న బస్టాండ్ ను తొలగించే ఉద్దేశ్యం తమకు లేదని, కాకపోతే ప్రభుత్వం తీసుకున్నటువంటి పెట్రోల్ బంకు నిర్మాణం కొనసాగిస్తూ, అదేవిధంగా ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రజల యొక్క ఆలోచన, అభిప్రాయం మేరకు బస్టాండ్ ని అలాగే ఉంచి, మరిన్ని బస్సులు రాకపోకలు జరిగే ప్రయత్నం చేస్తాము అన్నారు, అదే విధంగా బస్టాండ్ బాధ్యతలు కూడా పెట్రోలు బంకు ఎవరైతే నిర్వహిస్తారో వాళ్ళకి అప్పచెప్పి, అభివృద్ధి పరిచే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చి ప్రభుత్వం తరపున సహకరిస్తాము అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జారె మేనకోడలు దశదిన కర్మ కార్యక్రమంలో ఉండటంతో ప్రభుత్వాధికారి అయినటువంటి ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మిని స్వయంగా పంపించి బస్టాండ్ అభివృద్ధి పై నమూనా ప్రకారం అభివృద్ధి చేస్తాము అని డి.ఎం రాజ్యలక్ష్మి తెలియజేయడంతో బస్టాండ్ అభివృద్ధి చేస్తారు అనే ఆశాభావంతో దీక్ష విరమిస్తున్నట్లు డిపో మేనేజర్ కి బస్టాండ్ సాధన కమిటీ సభ్యులకు తెలియజేశారు. డి.ఎం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. గత మూడు వారాలు పైగా తమకు సహకరించిన ప్రజలకు, పాత్రికేయులకు, వివిధ పార్టీ నాయకులకు దీక్ష చేసిన సున్నం శ్రీనివాసరావు, తంబళ్ళ రవి, ఎస్కే వలీ, పాశం రవికుమార్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీపై నిందలేస్తే మాత్రం ఊరుకునేది లేదు

**కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి**



**మల్లాపూర్ జులై 21 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని పాత దారాజ్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ కొమ్ముల చిన్నారెడ్డి నిన్న మీరు చేసిన షుగర్ ఫ్యాక్టరీ కొరకై పాదయాత్ర చేసినందుకు ఒక రైతుగా నేను అభినందిస్తా కానీ కాంగ్రెస్ పార్టీపై నిందలేస్తే మాత్రం ఊరుకునేది లేదు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సరం లోపలనే ఒక వంద డెబ్బై కోట్లు (170) పాత బకాయిలు చెల్లించి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం మేము 2025 డిసెంబర్లో గా ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేపడతామని చెప్పాము మీ అరవింద్ గారికి కూడా తెలుసు పాత బకాయిలు కట్టకుండా ఏ పరిశ్రమకు కూడా ఏ బ్యాంకు గ్యారంటీ ఇవ్వదు మీ అరవింద్ గారు కూడా 2019లో పాదయాత్ర చేశారు అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఆ ఐదు సంవత్సరాలలో నయా పైసా కూడా షుగర్ ఫ్యాక్టరీ పై ఖర్చు చేయలేదు పైగా ఫ్యాక్టరీ భూములు అమ్మాలని చూసింది అప్పుడు అడ్డుకున్నది మా కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాబట్టి అనవసరమైన విషయాలు మాట్లాడకుండా మీ అరవింద్ గారిని అడగండి మా సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రి శ్రీధర్ బాబు గారు ఈ ఫ్యాక్టరీని ఎలా ప్రారంభించాలో ఎంతగా ఆలోచిస్తున్నారు మీ నాయకుడికి గుర్తు ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీని నిందించకుండా మీకే గనుక చిత్తశుద్ధి ఉంటే షుగర్ ఫ్యాక్టరీ విషయమై మాతో కలిసి రావాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తు మీరు మా ప్రభుత్వం పైన వేస్తున్న నిరాధారమైన ఆరోపణలను నిందలను ఖండిస్తున్నాను. ఈ కార్యక్రమం లో రైతులు నాయకులు మామిడాల శ్రీనివాస్ కొమ్ముల చిన్న చిన్నారెడ్డి,కలకోట శంకర్ , కొత్తూరి చిన్న రాజారెడ్డి ,పొలాస వివేక్,లు పాల్గొన్నారు

## ఐఆర్ఎస్ నుంచి ఐపీఎస్ దాకా - ప్రజాసేవలో ఐపీఎస్ చిత్తరంజన్





**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్గా (ఏ ఎస్ పి) విధులు నిర్వహిస్తున్న చిత్తరంజన్ , ఒక విలక్షణ ప్రజా సేవా పయనాన్ని సాగిస్తున్నారు. ఆయన దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే రెండు సర్వీసుల్లో సేవలందించడం విశేషం. చిత్తరంజన్ రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి , రిటైర్డ్ అగ్రికల్చర్ అధికారిణి హేమలత దంపతుల కుమారుడు. చిన్ననాటి నుంచే న్యాయబద్ధత, నియమ నిబద్ధతతో ఎదిగిన ఆయన, విద్యారంగంలో ఎప్పుడూ ముందుండేవారు. సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మొదట "ఇన్కమ్ టాక్స్ " శాఖలో డిప్యూటీ కమిషనర్ (ఐ ఆర్ ఎస్ %-% 2017 బ్యాచ్ గా సేవలు ప్రారంభించారు. దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించే కీలక విభాగాల్లో పనిచేయడం వలన ప్రజల సమస్యల పట్ల మరింత లోతైన అవగాహన ఏర్పడింది. ఐఆర్ఎస్ గా ఆయన ఎన్నో సేవలను అందించారు. అయితే, సమాజానికి నేరుగా సేవ చేయాలనే తపన అతనిలో మెండుగా ఉండడంతో, మళ్లీ సివిల్స్ రాసి ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)లో ఎంపికయ్యారు. ప్రస్తుతం జిల్లా పోలీసు యంత్రాంగంలో అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిత్తరంజన్ , గిరిజన ప్రాంతాల్లో శాంతి భద్రతల బలోపేతానికి కృషి చేస్తున్నారు. యువతకు ప్రేరణగా నిలిచే విధంగా మార్గనిర్దేశం చేయడంలో ఆయన ముందుండడం విశేషం. వెనుకబడ్డ జిల్లా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా యువత కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ నివారణకై ఎన్నో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. యువతకు ఆటల పోటీల రూపంలో మద్యపానం గంజాయి ధూమపానం అన్నిటికీ దూరం అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రజాసేవలో అతను జిల్లాలోని బెస్ట్ పంపించుకుంటు న్నారు. అధికారి మాత్రమే కాకుండా, నాయకుడిగా చిత్తరంజన్ సేవలు స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నాయి. మానవీయతతో కూడిన నియంత్రణతో నేరాల నివారణకు అంకితంగా పనిచేస్తున్నారు. "ఐఆర్ఎస్ నుంచి ఐపీఎస్ దాకా" అన్న చిత్తరంజన్ ప్రయాణం, ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన ఈ యువ అధికారి కథ యువతకి ప్రజలకి ఆదర్శం కావాలి.

## ఆదిత్య సిఎన్జి గ్యాస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి






**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 21 తెలంగాణ పత్రిక :** హన్మకొండ మడికొండ హైదరాబాద్ హైవే లో గల ఆదిత్య సిఎన్జి గ్యాస్ స్టేషన్ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల పౌర సంబంధాల శాఖ %c% ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.తదనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి పొంగులేటి కేక్ కట్ చేయించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు....ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దళారుల పంచాయితీ?

### కన్నీటి పర్వతమైన బాధితురాలు - ఎమ్మెల్యే మాకు న్యాయం చేయాలి





**కామారెడ్డి జిల్లా, జూలై 21 (తెలంగాణ పత్రిక):**రాజంపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అనేక అన్యాయాలు, అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నిన్నటి వరకు సోషల్ మీడియాలో ఆడియోలు షేర్ చేసిన బాధితులు తాజాగా మీడియా ముందుకు వచ్చారు. మొదటి విడతలో తమ పేర్లు జాబితాలో ఉన్నాయని, ఇళ్ల వద్దకు వచ్చి అధికారుల సమక్షంలో ఫోటోలు కూడా తీసుకున్నామని బాధితులు చెబుతున్నారు. అయితే తాజాగా అధికారులే మీరు అర్హులు కారు అంటూ తమను వెనక్కు నెట్టి వేశారని వాపోతున్నారు. నాయకుడి డబ్బు డిమాండ్ పేరు తొలగింపు బెదిరింపు బాధితుల ఆరోపణల ప్రకారం, ఓ కాంగ్రెస్ నాయకుడు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, మీరు షాపుకు రాకపోతే మీ పేరు జాబితా నుంచి తొలగిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని వెల్లడించారు.డబ్బులు లేని కారణంగా తమను అర్హుల జాబితా నుంచి తొలగించారని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే నడుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారదర్శక డ్రా నిర్వహించాలంటూ డిమాండ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించకుండా రహస్యంగా జాబితాలు రూపొందించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని డ్రా పద్ధతిలో పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. బాధితురాలు మహమ్మద్ సనా బేగం మాటల్లో మొదటి విడతలో నాకు ఐదవ సీరియల్ నంబరుతో ఇల్లు మంజూరైంది. ఇంటికి వచ్చి ఫోటోలు తీశారు. కానీ ఇప్పుడు మాత్రం 'మీరు అర్హురాలికాదని' అంటున్నారు. నా భర్త బీడీ ప్యాకింగ్‌లో పనిచేస్తున్నారు. మేము ఎనిమిదేళ్లుగా రేకుల షెడ్డులో నివసిస్తున్నాం. పూర్తి ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాను. బాధితురాలు సమీనా బేగం కన్నీటి వేదన మా కుటుంబం పేదది. భర్త పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యారు. గత 10 ఏళ్లుగా అద్దె ఇంట్లో ఉంటున్నాను. మొదట ఇల్లు మంజూరైంది అని చెప్పి, ఇప్పుడు జాబితాలో పేరు లేదన్నారు. అంతేకాదు, గతంలో పెన్షన్ కోసం రూ.10,000 చెల్లించాను. ఇప్పుడు కూడా ఇల్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు. నాకు న్యాయం కావాలి.ఎమ్మెల్యేకు బాధితుల విన్నపం రాజంపేటలో జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి స్పందించాలి. మాకు న్యాయం చేయాలి. మీరు గమనించకపోతే మేము ఇంకెవరివద్దకు వెళ్లాలి?" అంటూ బాధితులు కన్నీటి కళ్లతో కోరుకుంటున్నారు.

# అర్హులకు కాకుండా ఇస్తే ఆందోళన తప్పదు

### బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది - ఆంద్యాల రమేష్



**కామారెడ్డి జిల్లా, జూలై 21 (తెలంగాణ పత్రిక):**రాజంపేట గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై బీఆర్ఎస్ నాయకుడు ఆంద్యాల రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హుల్ని పక్కనబెట్టి అనర్హులకే ఇళ్లు కేటాయిస్తున్నారని, ఇలాంటి పద్దతులు కొనసాగితే తీవ్ర స్థాయిలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. మా ప్రభుత్వ హయంలో మొదలైన పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు""డబుల్ బెడ్ రూమ్ పథకం మా ప్రభుత్వ హయంలో ప్రారంభమై, లక్షల మంది నిరుపేదలకు ఇళ్లు అందాయి. కానీ ప్రస్తుతం ఈ పథకాన్ని అధికారులు, అధికార పార్టీ నాయకులు కలిసి కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారు. ఇది బాధాకరం. ప్రజలతో మోసం చేస్తున్నారు," అంటూ మండిపడ్డారు. డ్రా లేకుండా గుట్టుచప్పుడు కాకుండా లిస్టులు తయారు చేయడం విచారకరం ఇళ్ల కేటాయింపును కలెక్టర్ సమక్షంలో పారదర్శక డ్రా ద్వారా నిర్వహించాలి. కానీ ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా జాబితాలు తయారు చేసి, అధికార పార్టీ అనుకూలులకు ఇళ్లు కట్టబెట్టడం జరుగుతోంది. ఇది నిబంధనలకు విరుద్ధం, అని రమేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బాధితులకు అండగా ఉంటుంది "నిజమైన అర్హులకు ఇల్లు రాకుండా చేయడాన్ని మేము సహించం. బాధితులు చేపట్టే పోరాటానికి మా బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుంది. అవసరమైతే శాంతియుతంగా కానీ, బలంగా కానీ ఉద్యమానికి సిద్ధంగా ఉంటాం.బాధితుల న్యాయం కోసం రాజంపేట ప్రజలతో కలిసి నిలబడతాం, అని ఆయన స్పష్టం చేశారు.

# జులై 26-27 న అశ్వారావుపేటలో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె,సాబీర్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి జూలై 21 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట: 21 జులై భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్ల,3వ మహా సభలను జయప్రదం చేయండి 2025 జులై 26,27 తేదీలు శ్రీ శ్రీ కళ్యాణ వేదిక– అశ్వరావుపేట లో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎస్.కె, సాబిర్ పాషా మాట్లాడుతూ

1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించింది. వందేళ్ల సుదీర్ఘ పోరాటల చరిత్ర కలిగి ఈ దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైనా పాత్రను సిపిఐ నిర్వహిస్తుంది .దేశ జాతియోద్యమా పోరాటంలో విరోచితమైనా పాత్రను భారత కమ్యూనిస్ట్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం కోసం సాయుధ పోరాటాన్ని నిర్వహించి నాలుగున్నర వేల మంది అమరుల ప్రాణత్యాగంతో తెలంగాణను భరత్ లో విలీనం చేసిన చరిత్ర సిపిఐది. ఒక్క తెలంగాణలోనే నాటి సాయుధ పోరాటంలో తర్వాత పోడు, ప్రభుత్వ బంచారాయి భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐదే ప్రధాన పాత్ర. ఆధునిక భారతదేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర వహించింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ద్వితీయ మహాసభలు చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా అశ్వరావుపేట – శ్రీశ్రీ కళ్యాణ వేదిక ( కా" మియా జానీ నగర్, కా " పోటు ప్రసాద్ కా" బందెల నర్సయ్య, కా " ఏపూరి బ్రహ్మం, కా " యార్లగడ్డ భాస్కరరావు మెమోరియల్ హాల్ ) నందు 2025 జూలై 26, 27 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడమైనది. నూతన జిల్లా ఏర్పడిన ఈ పదేళ్ల కాలంలో సిపిఐ ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాల నిర్వహించింది భూమి సమస్య ప్రధానంగా ఉన్న ఈ జిల్లాల్లో గిరిజన, గిరిజ నేతర పేదల చేతుల్లో ఉన్న భూములకు భద్రత కావాలని, పోడు సాగు చేసుకుంటున్న పేదలకు పత్రాల ఇవ్వాలని వేలాది మందిని సమీకరించింది. మిలిటెంట్ పోరాలు నిర్వహించింది. ఈ జిల్లా సాగునీటి రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికయుతమైన పోరాటాలు చేసిన దశాబ్దాల చరిత్ర సిపిఐది. సాగునీటి కోసం జిల్లా రైతాంగం పడుతున్న ఇబ్బందులకు గుర్తించి గోదావరి జలాలను ఈ జిల్లా కు మళ్ళిచడం ద్వారా ఈ ప్రాంత భూములను సస్యశ్యామలం చేసేందుకు సిపిఐ నిరంతరం కృషి చేస్తుంది. సింగరేణి, కేటీపీఎస్, బిపిఎల్, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎండిసి, నవభారత్ తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్యవర్గానికి అండగా నిలిచింది. వారి హక్కుల సాధనలో, పరిశ్రమ పురోగతిలో సిపిఐ తన ప్రజా సంఘాలు ఎనలేని కృషిని కొనసాగుస్తున్నాయి. జిల్లాలో లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గాన్ని, వ్యవసాయ కార్మికులను, రైతులను, యువజన, విద్యార్థి, సమర శీల పోరాటాలను ఈ జిల్లాలో సిపిఐ నిర్వహిస్తోంది. భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం, సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం 2025 జూలై 26 27 తేదీలలో అశ్వారావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుంది. ఆశ్వారావుపేట ప్రాంతం ప్రజా పోరాటాలకు, భూ పోరాటాలకు, ప్రగతిశీలా భవాలకు పెట్టింది పేరు. జిల్లా నలుమూల నుంచి వచ్చే ప్రతినిధులకు స్వాగతం పలికి మహాసభల జయప్రదానికి మనసారా చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపినారు ఈ ప్రెస్ మీట్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు sd సలీం. నరాటి ప్రసాద్.జిల్లా నాయకులు జి రామకృష్ణ, విజయ్, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రిజర్వేషన్ పేరిట మోసం చేస్తుందని

### జిల్లాలోని గణపురం, హల్దీ ప్రాజెక్టులోకి సాగునీరు విడుదల చేయకుంటే ఆందోళన చేపడుతాం గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,21 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రిజర్వేషన్ పేరిట మరోసారి మోసం చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపినప్పటికీ మళ్లీ ఆర్డినెన్స్ పంపడం వల్ల బిల్లు ఆమోదం పొందదని, బీసీలను మోసం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు చేస్తుందని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు తరహాలో బిల్లు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామాలలో సర్పంచ్ పదవులు లేకపోవడం వల్ల పారిశుధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ లో అధికార పార్టీ నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘన చేస్తున్నారని మండిపడ్డారు. తమ ఇళ్ళ నుంచి నిధులు కేటాయించినట్టు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. జిల్లాలోని గణపురం, హల్దీ ప్రాజెక్టులోకి సాగునీరు విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండలం లోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య తో ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి మంజూరైన 1,85,000 ఒక్క లక్ష ఎనభై ఐదు వేల రూపాయల చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ చందర్, తోట నరసింహులు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి సత్తి, శ్రవణ్ కుమార్, మహేష్ యాదవ్, జలాల్పూర్ కిట్టు, సొసైటీ వైస్ చైర్మన్ మురళి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆర్థిక అండ

### గణేష్ కుటుంబానికి ?25,000 సహాయాన్ని అందజేసిన శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం



**శంషాబాద్, జూలై 21 (తెలంగాణ పత్రిక):**తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయిన మేకల గణేష్ ముదిరాజ్ కుటుంబానికి శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం ఆర్థికంగా అండగా నిలిచింది. మానవతా దృక్పథంతో సంఘం తరఫున రూ.25,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేసారు.గత జూన్ నెలలో గణేష్ అనుకోని ప్రమాదంలో కిందపడి తలకు తీవ్ర గాయమైంది. వైద్యం కోసం ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ జూలై 11న గణేష్ మృతి చెందాడు. ఈ విషాద ఘటనపై ముదిరాజ్ సంఘం స్పందిస్తూ కుటుంబాన్ని పరామర్శించింది.సంఘ సభ్యులు మాట్లాడుతూ – "గణేష్ అకాల మరణం మాకు తీరని లోటు. బాధిత కుటుంబానికి సంఘం తరఫున అండగా నిలవడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. ఒకరికొకరం తోడుగా ఉండే సమాజమే మాకు ప్రగతికి మార్గం."గణేష్ భార్య ఉద్వేగంగా మాట్లాడుతూ "నా భర్తను కోల్పోయిన ఈ దు:ఖ సమయంలో ముదిరాజ్ సంఘం మాకు అండగా నిలిచింది. ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి ఎంతో అవసరమైన సమయంలో ఇచ్చారు. అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు."ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం చేసిన సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని జన్మదిన వేడుకలు





**కామారెడ్డి జిల్లా, జూలై 21 (తెలంగాణ పత్రిక):**కామారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సిండికేట్ సభ్యులు మాజీ కౌన్సిలర్లు. మాజీ ఎంపీటీసీలు, దేవాలయ శాఖ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి,అన్ని విభాగాలకు చెందిన నాయకులు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనిసంబరాలను జరుపుకున్నారు. సిండికేట్ సభ్యులు మాజీ కౌన్సిలర్ ప్రసన్న పుట్టినరోజు కూడా జరుపుకోవడం జరిగింది. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టపాకాయలను కాల్చిన తర్వాత పండ్ల రాజు మరియు ప్రసన్నలకు కేకు కట్ చేసి అనంతరం అందరూ కలిసి పండ్ల రాజుకు ప్రసన్నకు శాలువాలతో బొకేతో సన్మానం చేశారు.

# జిఎంకు అధికారుల సంఘం వినతి



**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఖైరిగుర ఉపరితల గని వద్ద అధికారుల నిర్బంధాన్ని ఖండిస్తూ బెల్లంపల్లి ఏరియా అధికారుల సంఘం నాయకులు సోమవారం జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 20 వ ఆదివారం రెండవ షిఫ్ట్ కు హాజరైన ఖైరిగుర ఓపెన్ కాస్ట్ ఆపరేటర్లు అందరు కలిసి మూడవ షిఫ్ట్ కు హాజరయ్యే అండర్ మేనేజర్ లక్ష్మి నారాయణ, రెండవ షిఫ్ట్ మల్లయ్యలను గదిలో నిర్బంధించారు. రాత్రి 11: 30 నిమిషాల నుండి 12: 30 నిమిషాల వరకు బయటకు రాకుండా ధర్నా చేశారు. మూడవ షిఫ్ట్ కు హాజరయ్యే అండర్ మేనేజర్ లక్ష్మి నారాయణను పరిశీలనకు వెళ్ళకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని జి ఎం కు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, సంఘం నాయకులు ఉజ్వల్ కుమార్ బెహార, ఉమాకాంత్, శ్రీనివాస రావు, కృష్ణ మూర్తి,వీరన్న, మదీనా బాషా,జె శంకర్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్ల నిధులు విడుదల



**సంగారెడ్డి జూలై 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం.:**సంగారెడ్డి లోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణ బై ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో నూతన భవనం నిర్మించడానికి, మరియు పాత భవనాలకు మరమ్మత్తులు చేయించడానికి, మరియు కంప్యూటర్ పరికరాలను వినియోగంలోకి తేవడం, ప్రయోగ పరికరాల ల్యాబ్ వంటి వాటిని నిర్మిస్తామని తెలిపారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో పిడుగు పడి 15 మేకులు మృతి

### అధికారులు సకాలంలో స్పందించి. పంచనామ నిర్వహించి. ఎక్స్‌సియా చెల్లించాలని డిమాండ్ చేసిన మేకల యజమాని. కేసు పాక. పుల్లయ్య





**కొత్తగూడెం ఆర్ సి జూలై 21 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. కేసు పాక పుల్లయ్య అనే. మేకల కాపరి. మేకలు మేపుతుండగా. అకాల వర్షంతో.మేకల తోలుకొని చెట్టు కింద ఉండగా.అకస్మాత్తుగా పిడుగు పడి. 15 మేకలు మృతి చెందడం జరిగింది. ఆయనకు జీవనాధారం మేకలేనని. నాయందు దయవుంచి. ప్రభుత్వ అధికారులు స్పందించి. వెంటనే పంచనామ నిర్వహించి. ఎక్స్ గ్రేషియా చెల్లించాలని. అధికారులు వేడుకుంటున్నాడు. తక్షణమే అక్షరాలు చెల్లించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా



**తెలంగాణ పత్రిక జూలై21** రాయికోడ్ మండల కేంద్రంలోని రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలోనే .ఇందిరమ్మ ఇండ్లు 500 గ్యాస్ రైతు భరోసా మహిళలకు ఒక మహిళ కోటి మంది మహిళలతో చేయడమే ప్రభుత్వం లక్ష్యమని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితోటి అందోల్ నియోజకవర్గంలో పలు అబి .వృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు

## పైడిగుమ్మల్ లో అంగరంగ వైభవంగా బోనాలు పండుగ



**జహీరాబాద్ ప్రతినిధి జులై21(తెలంగాణ పత్రిక):**జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ పరిధిలో గల పైడిగుమ్మల్ గ్రామములో అంగరంగ వైభవంగా బోనాలు పండుగా గ్రామములో వడ వడ నుండి మహిళలు వైవిధ్యం తో బోనాపు కుండకు అలంకరణ తో ప్రతి మహిళా విధి విధి నుండి బోనావు కుండతో ఎత్తుకొని డప్పు వాయిదాలతో, స్వామి వారి నూత్యాలతో అంగారంగా వైభోవంగా మైసమ్మ తల్లీ ఆలయాన్ని అలంకరించి అమ్మ వారికీ వస్త్రహర్పణ, నైవిధ్యం తో మైసమ్మ తల్లికి మహిళలు మోకులు తీర్చుకొన్నారు. బోనాల పండుగ వేడుకల్లో గ్రామ ప్రజలు యువకులు విన్యాసాలు చేస్తు గ్రామ పెద్దలు మహిళలు పదుల సంఖ్య లో అందరూ పాల్గొని వర్షాలు భారీగా కూర్చాలని కరుణిచమని మైసమ్మ తల్లిని వేడుకొన్నారు. గ్రాములో బోనాల పండుగని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జయసింహరెడ్డి మాజీ ఎంపీటీసీ జ్ఞానరత్నం యూత్ ప్రెసిడెంట్ నాగిరెడ్డిపల్లి బాలాజ్, శివాజీ యూత్ సభ్యులు రమేష్ రాజు శ్రీకాంత్ నర్సింగ్ గ్రామ పెద్దలు నాగారం అంజిరెడ్డి శ్రీనివాసరెడ్డి మల్లన్న పటేల్ ఆరె ప్రభు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా రవాణా ఛేస్తున్న గంజాయి పట్టివేత




**జహీరాబాద్ ప్రతినిధి జులై 21 (తెలంగాణ పత్రిక):**జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండలం దిగ్వాల్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు అనగాతేది 21-07-2024 నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు దిగ్వాల్ గ్రామ శివారులోని నయారా పెట్రోల్ పంప్ ముందు వాహనాలు తనిఖీ చేయగా ఒక స్ప్లెండర్ బైక్ నేం ఏపీ 23ఏఎం 6521 గలదాన్ని ఆపి తనికి చేయగా బైక్ రైడర్ మంగలి రవీందర్ తండ్రి మాణిక్ దప్పూరు గ్రామం న్యాల్కల్ మండల్ అనునతడి వద్ద 400 గ్రాముల ఎండు గంజాయి లభించింది సతీష్ ఎస్ఐ కోహీర్ కేసు నమోదు చేసి నిందితున్ని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడమైనది

## సత్తుపల్లిలో మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, జులై 21 (తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలు సత్తుపల్లి పట్టణం, ద్వారకాపురి కాలనీ రోడ్డు - 07 లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ వారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా జరిగాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా మల్లికార్జున ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. నిర్విరామ సేవ, మీకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రుద్రాక్షపల్లిలో ఘనంగా బోనాల జాతర వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు**



**సత్తుపల్లి, జులై 21 (తెలంగాణ పత్రిక):**సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి గ్రామంలో సోమవారం జరిగిన బోనాల ఉత్సవాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని, మహిళలతో కలిసి పాల్గొని బోనం ఎత్తారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండల, రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## వాంకిడి మండలంలో ఆదివాసుల సంఘం నాయకుల బంద్ ప్రశాంతం

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఖ్య జి ఓ 49 ను ఉపసంహరించే వరకు పోరాటం ఆగదు మండల ఆదివాసి మరియు జిల్లా తుడుం దెబ్బ సంఘాల నాయకుల హెచ్చరిక**




**వాంకిడి జూలై 21 (తెలంగాణ పత్రిక):-** ఆదివాసులు మరియు తుడుం దెబ్బ నాయకుల పిలుపు మేరకు సోమవారం వాంకిడి మండల కేంద్రంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. వ్యాపా రస్తులు ఉదయం నుంచి తమ దుకాణాలను తెరవకుండా బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చారు.ఎప్పుడు జన సంద్రం తో కళ కళ లాడే ప్రధాన కూడళ్ళలో జనాలు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలం సంఘం జిల్లా అధ్యక్షులు జలపతి రావు, మరియు మండల తుడుం దెబ్బ అధ్యక్షులు మాడవి భీంరావు మాట్లాడుతూ.. జీఓ 49 మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా లోని తడోబా ,అందేరి ప్రత్యేక అడవిని కవ్వాల్ ప్రత్యేక అడవి లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ సంఖ్య 49కి కుమురం భీమ్ పులుల సంరక్షణ ప్రత్యేక అడవిని రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించకుండా,స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుం డా, పీసా చట్టం అమలు చేయకుండా ,జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు. పులుల సంరక్షణ ప్రత్యేక అడవుల పేరుతో ఆదివాసీలను ఖాళీ చేయించి ప్రభుత్వ అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి ఆదివాసులను, ఇతర పేదలను అడవులకు,ఊర్లకు మరియు భూములకు దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్ను తున్నాయి.దానికి నిదర్శనమే ఈ జీఓ నెంబర్ 49 తీసుకురావడం. దీన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బంద్ దృష్ట్యా మండల కేంద్రము లో అల్లర్లు జరగకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు వాంకిడి ఎస్సై ప్రశాంత్ గారు పోలీస్ సిబ్బంది తో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల తుడుం దెబ్బ గౌరవ అధ్యక్షులు ఊయిక రాము, అధ్యక్షులు మడావి భీమ్ రావు, బీజేపీ పార్టీ మండల నాయకులు దుర్గం పెంటు,ఆత్రం దేవ్ రావు,సీడం జైతు, ఆత్రం మారు,ఆత్రం లక్ష్మణ్,భీమ్ రావు మరియు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన దేశీ ఛాయి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**యువత వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,21 (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దేశీ చాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేశి చాయి సెంటర్ ను ఆమె ప్రారంభించారు. యువత వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్, మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ చందర్, తోట నరసింహులు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి సత్తి, శ్రవణ్ కుమార్, మహేష్ యాదవ్, జలాల్పూర్ కిట్టు, సొసైటీ వైస్ చైర్మన్ మురళి తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ గా ఉన్న కల్లూరును మున్సిపాలిటీగా చేసిన ఘనత ఎమ్మెల్యే మట్టా రాగమయిది

**ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చూపిస్తాం.. ఏ గ్రామమైన సిద్ధం.. - ఏఎంసి భాగం**



**కల్లూరు, జులై 21 (తెలంగాణ పత్రిక):**పంచాయతీ గా ఉన్న కల్లూరు ను మున్సిపాలిటీగా చేసిన ఘనత ఎమ్మెల్యే మట్టా రాగమయిది అని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి చూపిస్తాం.. ఏ గ్రామమైన సిద్ధం అని కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి అన్నారు. సోమవారం కల్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి జడ్పిటిసిగా ఉండి ఏమి ఉద్ధరించారు కల్లూరుని అని ప్రశించారు. కల్లూరు మండలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు ఏ ఊర్లలో ఇచ్చారు అన్నారు. మున్సిపాలిటీ చేయటమే కాకుండా 15 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది అన్నారు. మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామాలన్నిటికీ రూప్ రేఖలు మార్చడానికి నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇప్పుడు కల్లూరు మండలంలో స్థానిక ఎమ్మెల్యే రాగమయి 1100 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు, అందులో లబ్ధిదారులు 800 మంది ఆర్డీ గ్రౌండ్ కూడా అయిన సంగతి తెలుసుకో అన్నారు. ఏరోజైనా మీరూ గ్రామంలో అయినా ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా అన్నారు. కల్లూరు మండలంలో మీ ఊర్లో కూడా ఎస్సీ సప్లై నిధులు ఇచ్చాము మేము అన్నారు. కల్లూరు మండలం మండలంలో 250 కోట్లు పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇచ్చాము అన్నారు. ఎస్డిఎఫ్, డిఎంఎఫ్ టి కింద సిమెంట్ రోడ్స్ మేము పోసాము అన్నారు. హాస్పటల్లో, షాదీఖాన కట్టించాం అని అన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధంగా హాస్పటల్ ఆగిపోతే, ఎమ్మెల్యే మంత్రులను కలిసి నిధులు తీసుకొచ్చి హాస్పటల్ అంత పూర్తి చేసి ప్రారంభించు కోవడానికి రెడీగా ఉంచారు అన్నారు. ఒక కల్లూరే కాదు పెనుబల్లి, సత్తుపల్లి కూడా ఎమ్మెల్యే నిధులు హాస్పిటల్ కి నిధులు తీసుకొని వచ్చి పూర్తి చేపించారు అన్నారు. కల్లూరికి ఐటిఐ కాలేజ్ ఇచ్చారు అన్నారు. కల్లూరికి మునిసిపల్ ఆఫీసు, పాలిటెక్నిక్ కాలేజీ కోసం మంత్రుల దగ్గరికి వెళ్లి ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. అతి త్వరలో అది కూడా వస్తాయి అన్నారు. ఇరిగేషన్ల నిధులు లేకపోయినా గాని ఎమ్మెల్యే పట్టుబట్టి మంత్రి దగ్గర కూర్చొని కల్లూరు మండలంలో ఎనిమిది కోట్లు పెట్టి చెక్ డామ్ శాంక్షన్ చేయటం జరిగింది. అన్నారు. ఇప్పుడు అది టెండర్ ప్రాసెస్ లో ఉంది అన్నారు. ఈరోజు మీ బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ లో కూర్చున్న వాళ్ళందరికీ రుణమాఫీ అయింది 500 రూపాయలు బోనస్ వచ్చింది కల్లూరు మండలంలో రౌడీ రాజకీయం చేసింది మీరు అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఆళ్లకుంట నరసింహారావు, లక్కీనేని కృష్ణ, నారాయణపురం నుండి సత్యనారాయణరెడ్డి, లింగాల నుండి దుర్గాప్రసాద్, సత్యంబాబు, చెన్నూరు కేవియర్, పెద్దకొరుకోండి అన్నం రాజు, బతులపల్లి నుండి పిచ్చిరెడ్డి, కొర్ర, శ్రీనివాసరావు, తురాబ్ అలీ, ఉస్మాన్ కప్పలబంధం నుండి మాధవ, పేరువంచ భరత్, వెంకటేశ్వరరావు, రాము, సుబ్బారావు, కాంతారావు, కరుణాకర్, దినకర్, రవి, కృష్ణారెడ్డి, పంతులు,శివనాయక్, కొర్లగూడెం రామకృష్ణ, చంద్రుపట్ల విజయరావు, బోడేమల్ల రామకృష్ణ, దామాల సురేష్ బాబు,నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబు

**యర్రబోయినపల్లిలో 26మంది సభ్యులతో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక**

**కల్లూరు జూలై 21(తెలంగాణ పత్రిక):**సోమవారం యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 26 మంది సభ్యులతో కూడిన గ్రామ కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బీరవల్లి రవి, నేరెళ్ల రాము. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల సత్యానందం, కొలికపోగు కృష్ణ. కోశాధికారిగా కోట నాగరాజు ను మిగతా 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏగుపాటి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేతల మద్దతుతో గ్రామాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి కీలకమైన అధ్యక్ష పదవికి తనని ఎన్నుకోవడంలో వారికి ఉన్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని అన్నారు. తాత ముత్తాతల నుండి తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉందని ఇకపై అదే నమ్మకంతో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సీనియర్ నేతల సహకారంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో



## ఉచిత చేతి పంపు ప్రారంభం




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై21:**మండల కేంద్రము తెలగారం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపును సోమవారం సిడిఏ కార్య దర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామములో ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటంతో ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తెళ్ళ ఎబినేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి,ఏఐసిసి నాయకులు నాచుముత్తి సుందర్ రాజు,తిమొతి పలువురు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# టీయుడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

### రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్







**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 21:** టీయుడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ స్టేట్ సెక్రటరీ గుండ్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయుడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు. వనపర్తి మండలం చిట్యాల వద్ద ఉన్న దేశినేని పంక్షన్? హాల్లో 23న బుధవారం జరగనున్న తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వారిని కోరనున్నట్లు తెలిపారు. కమిటీలో ఉండేవారే లీడర్లు కాదని, సభకు వచ్చే ప్రతిఒక్క జర్నలిస్టు లీడరేనని అన్నారు. జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుంచి యునియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవలే న్యాయవాద పట్టా అందుకున్న సీనియర్ జర్నలిస్టు పౌర్ణా రెడ్డిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు వనపర్తి నుంచి వచ్చిన యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాధవరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, జర్నలిస్టులు ఊషన్న, శ్రీనివాసరావు, రాజు, మణ్యం, నరసింహరాజు, అరుణ్, ఎన్. శ్రీనివాస్, రవికాంత్, విజయ్ కుమార్, బాలరాజు, కిరణ్ కుమార్ గౌడ్, రాజేంద్రప్రసాద్, ఎం.గోపాలకృష్ణ, ఎ.విజయ్, పరుశరాముడు, కెఎం. భాషా,అతీఖ్ పాషా, మణ్నెం, రమేష్, నాగరాములు, రాంబాబు, రామకృష్ణ, రంజిత్, తరుణ్, ప్రకాష్, గోపి, నాగరాజు, మహేష్, శంకర్, మిద్దె రాములు, శ్రీకాంత్, బద్రుద్దీన్, గోవిందు, రాజేష్, ఎం. రాములు, ఎ. రాము, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దయాకర్ రావు



**కల్లూరు జూలై 21 (తెలంగాణ పత్రిక):** సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దామాల దయాకర్ రావు మధిరలో జరిగిన జిల్లా మహాసభలలో ఎంపికయ్యారు. గత నాలుగు సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీలో ఉంటూ ప్రజా సంఘాలు, కార్మిక సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటంతో గుర్తింపు రావడంతో ఆయనను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల మండల కార్మిక సంఘాలు సిపిఐ మండల పార్టీ లతోపాటు కార్మిక సంఘాల బాధ్యులు జిల్లా జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు కృష్ణ రాజశేఖర్ మాధవ్ పలు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ప్రజల మధ్య కార్మిక సంఘాలలో పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# యువత చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### క్రీడలు స్నేహ భావాన్ని శారీరక దారుధ్యాన్ని పెంచుతాయి.





**మేడిపల్లి తెలంగాణ పత్రిక జూలై 21.** మాధకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబల్ టోర్నమెంట్, యస్ డబ్ల్యు ఆర్ యస్ మేడిపల్లి నందు, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు మాదకద్రవ్యాల వ్యసన నివారణపై అవగాహన కల్పించేందుకు మేడిపల్లి మండలం లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడిందనీ అన్నారు. ఆయన మేడిపల్లి మండల యువతకు, క్రీడాకారులకు. గంజాయి, డ్రగ్స్ వాడక దుష్ప్రభావాలు, న్యాయపరమైన ఫలితాలు( ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్లు) గురించి స్పష్టంగా వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా మానసిక శారీరక అభివృద్ధి ఉంటుందని సూచించారు. క్రీడల వల్ల ఏకత్వం, క్రీడా స్ఫూర్తి, సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ నందు మొత్తం 4 టీమ్స్ పాల్గొన్నాయి. వల్లంపల్లి గ్రామా టీమ్ గెలిచారు ఈ గెలిచిన టీమ్ ని కోరుట్ల సర్కిల్ లెవెల్ లో గేమ్ అడుటకు పంపబడునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యుల ను పరామర్శించిన గొంగిడి




**గుండాల, తెలంగాణ పత్రిక:** మండల మండల కేంద్రానికి చెందిన నల్ల యాదయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మద్దుల బాల్రెడ్డి గిరకత్తుల శ్రీనివాస్ కుంచాల అంజిరెడ్డి రామ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

# జి ఓ నెంబర్ 49 చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిఎర్మ పున్నం






**భీమారం జులై 21 తెలంగాణ పత్రిక:** సోమవారం రోజున ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో బాగంగా తెలంగాణ ఆది వాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో చెన్నూర్ మండల కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన, మరియు ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం ఆధ్వర్యంలో జి ఓ నెంబర్ 49 కాఫీల ధగ్నం, చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సిపిఎం మద్దతు ఇచ్చిందని అన్నారు.బీజేపీ, మోడీ ఆదివాసీ,పేదలను వాళ్ళ గ్రామల నుంచి, భూముల నుంచి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందని వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జి ఓ నెంబర్ 49 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ జి ఓ అమలు జరపడం కోసం దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్నది. దీని వలన 339 గ్రామాలు, 3 లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు, పేదలు కోల్పోవడం జరుగుతుంది. మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వల్ టైగర్ జోన్, ప్రాణహిత కృష్ణ జింకల అబయ అరణ్యం, శివ్వారం మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లాలో అనేక గ్రామాలు ఖాళీ చేయించే ప్రయత్నాలు ప్రారంభించడం జరిగింది.తరతరాలుగా అక్కడే నివాసం ఉంటున్న ఆదివాసీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది కానీ అక్కడి అటవీ శాఖ అధికారులు ఇండ్లు నిర్మించు కోవడానికి లేదంటూ ఆంక్షలు విధిస్తూ ఇండ్లు నిర్మిస్తే కేసులు పెడతామని హెచ్చరికలు చేస్తున్నారు. నెన్నెల మండలం లోని కర్జి గ్రామం లో టీ డి పి ప్రభుత్వ మంజూరు చేసిన ఇండ్లు నిర్మించు కున్నారు మరియు గత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు నిర్మించు కొన్నారు ఇప్పుడు ఆ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవ దానికి అటవీ శాఖ వేధింపులు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించు కోవడానికి రెవెన్యూ స్థలం నుండి కనీసం ఇసుక కూడా తెచ్చుకొనివ్వడం లేదు. ఇదంతా జి ఓ నెంబర్ 49 చట్టం లో భాగంగా అటవీశాఖ అధికారులు చేస్తున్న వేధింపులు. మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు, పేదలకు వ్యతిరేకంగా ఉన్నాయి వీటిని విరమించు కోకుంటే మరిన్ని పోరాటాలు చెయ్యడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు సామల ఉమారణి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీ ఏ జి ఎస్) నాయకులు భాగాల మహేష్, సీఐటీయూ మండల నాయకురాలు శారద, డి వై ఎఫ్ ఐ నాయకురాలు సరిత, మహిళా మండలి నాయకురాలు బోయిరే రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోషం, చంద్రప్రమీల, మహేశ్వరి, బాపు, ఎల్లక్క పాల్గొన్నారు.

# కల్పగుర్ గ్రామంలో చెత్తాచెదారం దుర్వాసనతో కూడిన రోడ్లు







**సంగారెడ్డి జూలై 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం:** సంగారెడ్డి మండలం కల్పవూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని ప్రజల యొక్క వాదన. చెత్త రోడ్ల వెంబడి వేస్తే అలాగే ఉండి దుర్వాసనతో ఊరు మొత్తం వాసన లేస్తుందని ఇలాంటప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తీసుకుపోవడంలో విఫలం కావడం ముఖ్య కారణమని గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే వాటర్ ట్యాంక్ చుట్టూ పొదలతో అలకపోయినా స్థితిలో ఉంది కాబట్టి అలాంటప్పుడు చెత్తను కూడా సప్లై చేయడం లేదని మంచినీరు తాగి వాటర్ ట్యాంకును కూడా చూసుకొని పరిస్థితుల్లో సిబ్బంది ఉన్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఇలాంటి చెత్త చెదారం ఉండడం వలన వర్షాకాలం కాబట్టి మలేరియా మరియు డెంగ్యూ లాంటి వ్యాధులు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపే వారు ఈ యొక్క చెత్తని శుభ్రం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఊరెమ్మడి ఉన్నటువంటి పొదలను కూడా ఆఫ్ చేసి ఊరికి వెళ్లే దారి ప్రమాదకరంగా మారిందని అలాంటప్పుడు ప్రజలు అందరూ కోరుకునేది ఏమనగా రోడ్డును ఇరువైపులా సాఫ్ చేసి చెత్తాచెదారాన్ని తీసేయవలసిందిగా కోరుతున్నారు.

# "నర్సంపేట రూరల్ బిఆర్ ఎస్ యూత్ కమిటీ నూతన ఎన్నిక"

### అధ్యక్షులుగా గన్న రాజేష్ రెడ్డి




**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక :** నర్సంపేట రూరల్ మండల యూత్ కమిటీ నీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఆదేశాల మేరకు. నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నర్సంపేట రూరల్ మండలం యూత్ కమిటీ ని నూతనంగా ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షుడుగా:గన్న రాజేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్: .మంచిక హరీష్,.పెండ్యాల స్వామి, ప్రధాన కార్యదర్శి. సంగెం శ్రీకాంత్ అధికార ప్రతినిధులు. .బుస శ్రీశైలం,.దారావత్ మహేందర్, ఉప అధ్యక్షులు .భాషబోయిన ప్రవీణ్,.కర్నూరి హరీష్,.కొంగర మురళీ,.ఆల్లె రాజు,.గజ్జి రాము, సహాయ కార్యదర్శులు.జినుకల అఖిల్,.పుట్ట అఖిల్,.బయ్య నవీన్,.చెరిపెల్లి రాజు, కోశాధికారి. అజ్మీర నరేష్ కార్యవర్గ సభ్యులు.చిలుక నరేందర్, .దరావత్ రాజు,.వాంకుడోతు అక్షయ్ కుమార్,.మోటం హరీష్,.నునావత్ పవన్ కుమార్,.భూక్య సుమన్ లను మండలం లోని అన్ని గ్రామాల నుండి ఎన్నిక చేయడం జరిగింది అని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు.యూత్ కమిటీ పార్టీ నీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు,క్లస్టర్ ఇన్చార్జి మోటురి రవి,సీనియర్ నాయ కులు బోల్లం బక్కయ్య,గడ్డం రాజు,బగ్గి రాజు,జై కిసాన్,బాణోత్ రవి,చిప్ప ప్రశాంత్,సమ్మెట రంగయ్య తదతరులు ఉన్నారు.

# చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 21 (తెలంగాణ పత్రిక):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ సభ్యుడు బత్తుల సత్తన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బత్తుల సత్తన్న కుటుంబానికి చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ మరియు గ్రామస్తులు 50,100 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. సత్తన్న కుటుంబ సభ్యులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ నుండి 20వేలు, గ్రామ ప్రజల నుండి 30,100 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం సిపిఐ 52వ డివిజన్ కార్యదర్శిగా బానోత్ ధనరాజ్ సహాయ కార్యదర్శిగా ముత్యాల అజయ్



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ జూలై 21 ( తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డివిజన్ మహాసభలో జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమే నిరంతరం నిరుపేదలకు అండగా ఉంటుందని కార్మిక శ్రామిక వర్గ పోరాటంలో ముందు నిలుస్తుందని ఎర్రజెండా నిరుపేదలుగా అండగా ఉంటుందని సామాన్య ప్రజలను కాపాడుకోవడంలో ఎర్రజెండా సిపిఐ ముందుంటుందని ఆయన అన్నారు కొత్తగూడెం 52వ డివిజన్ కార్యదర్శిగా బానోత్ ధనరాజ్ గారిని సహాయ కార్యదర్శిగా ముత్యాల అజయ్ యాదవ్ మరో సహాయ కార్యదర్శిగా బత్తుల సత్యనారాయణ ను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కామల్ల రాజ్ కుమార్ మొహమ్మద్ సోహెల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ పలురు సిపిఐ నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

# మీసేవ..దోపిడి సేవ అమాయకులను మోసం చేస్తున్న మీసేవ కేంద్రాలు పర్యవేక్షించని అధికార గణం

**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** ప్రజలకు అందుబాటులోకి రావడం కోసం ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించడం కోసం గతంలో ప్రభుత్వాలు మీసేవ కేంద్రాలను పెద్ద ఎత్తున అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించింది.కానీ మీసేవ కేంద్రాలు దోపిడి కేంద్రాలుగా మారి ప్రజలను అమాయకులను బురిడీ కొట్టిస్తూ అమాయకుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ పనులు మాత్రం జరగటం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తు న్నాయి.ఈ కేంద్రాలను పర్యవేక్షించాల్సినటువంటి ఉన్నత అధికారులు సంబంధించినటువంటి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించి కేంద్రాలను పట్టించుకోకపోవడంతో మీసేవ కేంద్రాలలో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఏ విధంగా ప్రజలకు సర్టిఫికెట్లు అందజేసిన వాటిని పట్టించుకునే వారు లేక వారు విచ్చలవిడిగా ప్రజల వద్ద నుండి డబ్బులను స్వాహా చేస్తున్నారు.మండల కేంద్రాలతో పాటు పట్టణ కేంద్రాలలో ఏర్పాటు చేసినటువంటి మీ సేవ కేంద్రాలలో సంబంధించినటువంటి సర్టిఫికెట్లను తీసుకొని మీసేవ కేంద్రాలకు వెళ్తే కనీసం సంబంధించినటువంటి బాధితుడుని సమాచారం తెలుసుకోకుండానే మీ సేవ సిబ్బంది ఇష్టానుసారంగా ఆన్లైన్ చేస్తూ తప్పుడు తడకలతో నమోదు చేస్తూ తీవ్రమైనటువంటి ఇబ్బందులకు వినియోగదారులను గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కాలంలో అనేక పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినటువంటి మీ సేవ కేంద్రాల్లో సరైన విధంగా ఆన్లైన్ కాక సరైన విధంగా ఆన్లైన్ చేయక నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో డబ్బులు మాత్రం తీసుకొని సరైన విధంగా ఆన్లైన్ చేయకపోవడంతో అనుకున్న సమయానికి ఎంతో ఆశతో ఆన్లైన్ చేసుకున్నటువంటి వినియోగదారులు తీవ్రమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్న పరిస్థితులు ఈ మధ్యకాలంలో చాలా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి .కులం ఆదాయం విద్యా వైద్యం వివిధ రకాల ఆన్లైన్ సర్టిఫికెట్లతో పాటు పాస్పోర్ట్ లో ఆన్లైన్ చేసుకునే సమయంలో కనీసం సంబంధించినటువంటి బాధితుడికి క్వాలిఫికేషన్ కూడా అడగకుండా ఇష్టానుసారంగా ఆన్లైన్ చేయటంతో సదర బాధితుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని పాస్పోర్టు సకాలంలో రాక నెలల తరబడి ఎదురుచూసిన పరిస్థితులు ఉన్నాయని సదర బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖానాపురంలోని ఓ మీసేవ కేంద్రంలో ఆర్చి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రంలో తప్పుడు తడకలో దొరలటంతో చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి మీ సేవ కేంద్రాలపై పర్యవేక్షణ అధికారులు తక్షణమే తనిఖీలు చేసి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలని బాధ్యతలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాల పండుగ




**(తెలంగాణ పత్రిక జులై 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ):**ఖమ్మం రెడ్డి పల్లి గ్రామం మారెమ్మ గుడి ప్రాంతంలో ఆషాడ మాసం బోనాల పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవం గా నిర్వహిం చారు . తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలను మహిళలు భక్తి శ్రద్ధలతో తయారుచేసి డప్పు వాయిద్యాలతో , మేళతాళలతో , నృత్యలతో ఊరేగింపుగా వెళ్లి మారెమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో , సిరి సంపదలతో , పాడిపంటలతో, సుఖ సంతోషాలుగా ఉండాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు రామశర్మ , గుర్రం పద్మ ,నాగమణి ,వరలక్ష్మి ,రంగమ్మ , తీగల నాగమణి , అనుమల పద్మ తదితరులు పాల్గొన్నారు .

# ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడు పిడమర్తి గాంధీ ఘన సన్మానం



**కోదాడ జూలై 21** కోదాడ పట్టణం లోని పరిధిలోని సాయినగర్ కాలనీ 22 వ వార్డు వాస్తవ్యులు పిడమర్తి గాంధీ ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారిని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు ఆర్.సత్యనారాయణ రెడ్డి, బోధ సత్యనారాయణ రెడ్డి, చల్లా వినాయకరావు, చందా వెంకటయ్య, కకోలా శ్రీనివాస్, కీత రామకృష్ణగార్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్ వర్మ, ఎస్ కే రహీం, పోలగాని సైదులు, వై రాఘవయ్య ఎల్ఐసి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆర్టీఏ ఉపేందర్, ఉప్పు నవీన్ కుమార్ సాపాటి గోపిరెడ్డి లు పాల్గొన్నారు.

# కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి గాజులరామారం డివిజన్ నంది హిల్స్ లో పాదయాత్ర చేసి, కాలనీలలో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో నంది హిల్స్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రాంబాబు ట్రెజరర్ శరత్ శివరామకృష్ణ కుమార్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అడ్వైజర్, జగదీష్ కుమార్ రెడ్డి, జంగారెడ్డి, సురేష్ , అగస్తయ్య, రాకేష్, శ్రీను, ఆవుల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్లతో ప్రారంభమైన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్





**ఏటూరునాగారం(ములుగు) జులై21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి,ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్? వ్యాధులపై అప్రమత్తత, రేషన్? కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై సమీక్ష.ములుగు కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొంటున్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు

**ముస్తఫానగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 21:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని ముస్తాపనగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ వెల్లడించారు. సోమవారం రోజున ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ గ్రామ అభివృద్ధిలో భాగంగా భవిష్యత్తులో ఆ ప్రాంతంలో గ్రామపంచాయతీ కి ఆదాయం సమకూర్చే విధంగా దుకాణాల సముదాయం చేపడతామని ఉద్దేశంతోనే తప్ప అంతకుమించి తమకు వేరే దురుద్దేశం లేదని స్పష్టం చేశారు మహనీయుడు విగ్రహ నిర్మాణంలో తమ వంతు కృషి ఎప్పటికీ ఉంటుందని అన్నారు. నిర్మాణం పూర్తయ్యే వరకు మా గ్రామం తరపున గ్రామస్తులు సహకరిస్తామన్నారు. తమపై తమ గ్రామం పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని వెల్లడించారు. జయశంకర్ విగ్రహాన్ని తాము అడ్డుకుంటున్నామని వస్తున్న ఆరోపణలకు తాము చాలా బాధపడుతున్నామని తెలిపారు అందుకోసమే గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి బాధ్యతల నుండి తను తప్పుకోవడానికి నిర్ణయించుకున్నట్లు కృష్ణకాంత్ యాదవ్ తెలిపారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ మృతి ఎర్రజెండాకు తీరనిలోటు

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న**



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 21:**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండా కు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ఊహ వచ్చినాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించాలని చెప్పారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాడు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు గుణగంటి రామచంద్రు, కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా, అరుణ, పల్లా బిక్షం,నాగేష్, ఆశీర్వాదం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల తక్షణ పరిష్కారమే పోలీస్ గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 21:**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో



పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఆదివాసీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**




**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 21 :-**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ జంతువు పులిని కాపాడడానికి మహారాష్ట్ర లోని తడోబా-అందారి, తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ తో పాటు కొమరం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ పేరిట పులుల అభయారణ్యం జీవో నెంబర్ 49ని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు నిలిపివేయాలని మధ్యంతర జీవో జారీ చేసింది అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రతినిధుల బృందం రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రివర్యులు, మంత్రి సీతక్క, ముఖ్య మంత్రి తదితరులతో మాట్లాడి జీవో నిలుపుదల చేసినందుకు ఆ ప్రాంత ప్రజలు, ఆదివాసీల తరపున, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు.ఆదివాసీ సంక్షేమానికి, అస్తిత్వాన్ని కాపాడటానికి ఈ నిర్ణయమే తార్కానమని, త్వరలోనే పోడు భూములకు కూడా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు ఉమ్మడి ఆస్తుల పేరిట కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలకు మద్దతు ఇవ్వకుండా, అనుమతులు ఇవ్వకుండా అభ్యంతరాలు తెలపడం వెనకబడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని ఆపడమే అవుతుందని దీనిని బిజెపి నాయకులు వారి నాయకత్వానికి ఈ ప్రాంత అవసరాలను తీర్చే విధంగావిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**వన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**
**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన విప్**



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 21:**మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం అంబారిపేట గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి వారి దేవాలయ ఆవరణలో మొక్కలు నాటారు.. అనంతరం శ్రీ ఓంకారేశ్వర స్వామివారిని దర్శించి కథలాపూర్ మండలం పరిధిలో ఇటీవల మంజూరి అయినా 14 లక్షల విలువ గల 35 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని తెలిపారు...ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు..మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని దీనివల్ల చెరువులు కుంటలు నిండి భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. అడవుల్లో పండ్ల మొక్కలు పెంచడం వలన వన్య ప్రాణులకు కూడ ఉపయోగం ఉంటుంది అన్నారు..ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు.. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.త్వరలోనే ఉమ్మడి మేడిపల్లి కథలాపూర్ మండల ప్రజల చిరకాల వాంఛ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు.. ఇప్పటికే సుమారు 6 కోట్ల మీద రూపాయలతో పనులు జరిగిందని మిగతా పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు.. కుడి ఎడమ కాలువలకు భూసేకరణ జరుగుతుందని కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు

# బీసీ హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి..!

**హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల అలవాట్లలో మార్పులు..!!**
**ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై విచారణ జరిపించాలి**
**బిజెపి పట్టణ అధ్యక్షులు, బత్తుల శంకర్ బాబు డిమాండ్.**




**హుస్నాబాద్, జులై 21 (తెలంగాణ పత్రిక):** హుస్నాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్ ను బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు,బీజేపీ నాయకులతో కలిసి సందర్శించి, పరిశీలించారు. విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోని, విద్యార్థుల యొక్క గదులను, వారు ఉపయోగించుకునే మరుగుదొడ్లు పరిశీలించగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ, దుర్వాసన వస్తుంది.ఇటీవల ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయాన్ని అక్కడున్న వంట మనిషిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమైన సంఘటనని అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. వార్డెన్ యొక్క నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల యొక్క అలవాట్లో మార్పులు జరిగి, ఆయన యొక్క వ్యవహార శైలి, నిర్లక్ష్యం వల్లే విద్యార్థులు చెడు అలవాట్లుకు పాల్పడ్డారని తెలిపారు. అర్ధరాత్రి విద్యార్థులు బయటికి వెళ్తూ, చెడు అలవాట్లకు పాల్పడుతుంటే హాస్టల్ వార్డెన్ ఏం చేస్తున్నారని, ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ భాధ్యత విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలి. కానీ ఈ రోజు హాస్టల్ సందర్శించిన సమయంలో హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో లేరు. తన వ్యక్తిగత పనులపై ఎక్కడికో వెళ్లినట్లు తెలిసింది. అంటే వార్డెన్ ఏరకంగా విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉన్నాడో స్పష్టంగా కనిపిస్తోంది. ఇరుకు ఇరుకు గదుల్లో హాస్టల్ లో ఒక్కొక రూంలో 8 నుంచి 10 మంది విద్యార్థులు ఉంటున్నారు. పైనా ఫ్లోర్ లో గచ్చుపై విద్యార్థులు పడుకోవడం చాలా భాధగా అనిపించిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మరుగుదొడ్లను పరిశీలిస్తే ఘోరమైన దుర్గంధం వెదజల్లుతూ, దుర్వాసన వస్తోందని, విద్యార్థుల ఏరకంగా మరుగుదొడ్లను ఉపయోగించుకుంటున్నారో, దారుణమైన పరిస్థితుల్లో విద్యార్థులు చదువుకుంటున్నట్లు, కనిపిస్తోందన్నారు. హాస్టల్ కు స్వంత భవనం లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందుల నడుమ విద్యార్థులు ఉంటున్నారని పేర్కొన్నారు. వంటమనిషికి 8 నెలల నుంచి జీతాలు లేకపోవడంతో అప్పులు చేసుకుంటూ, కుటుంబాన్ని పోషిస్తున్నాను ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తును నిర్దేశించేది గురువులు మాత్రమే, కానీ వార్డెన్, అలాగే పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను దురుసుగా మందలించడం వల్లే విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరిపించాలని, వార్డెన్ ను సస్పెండ్ చేయాలని, బీసీ హాస్టల్ కు స్వంత భవనం కేటాయించాలని, విద్యార్థులకు కాస్మోటిక్స్ బిల్లులు, వంటమనిషికి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని, మంత్రి పొన్నం ప్రభాకర్ ని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల ఎబివిపి నాయకులు విద్యార్థుల సమస్యల కోసం ధర్నా నిర్వహిస్తే, ప్రభుత్వం వారిపై అక్రమంగా కేసులు నమోదు చేసిందని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేసులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారి, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా ?

**నంగునూరు, జులై 21(తెలంగాణ పత్రిక):**గ్రామాలను కలుపుతూ అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతుండడంతో అత్యవసర పరిస్థితుల్లో మరిన్ని కష్టాలు పడుతున్నారు. వివరాలలోకి వెళ్తే సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయంకు వెళ్లే దారి ముఖ్యంగా మండలానికి చెందిన ప్రజలు హైదరాబాద్, చేర్యాల, జనగాం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దీనికి తోడు ఈ రహదారి గుండా మండలానికి చెందిన నాగరాజు పల్లి, అంక్షాపూర్, ఖానాపూర్, నర్మెట, మైసంపల్లి, తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వివిధ అవసరాల నిమిత్తం రావాల్సి ఉంటుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఈ రహదారి వెంట ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం పడితే రోడ్డు గుంతల మయంగా మారి వాహనదారులకు చుక్కలు చూపిస్తుంది. రోడ్డు గుండా నిత్యం ప్రజలు రద్దీగా ఉండే దేవాలయం ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే వాహనదారులు నరకం చూస్తున్నారు. కురుస్తున్న కొద్దిపాటి వర్షానికి రోడ్డు చిత్తడిగా మారుతోంది. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్ళేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ



రోడ్డుపై వెళుతున్న ఒక ద్విచక్ర వాహన దారుడు ఆ బురదలో అదుపుతప్పి కింద పడడం గమనార్హం. ఇలాంటి సంఘటనలు



నిత్యకృత్యమయ్యాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు పరిస్థితి మరింత దారుణమని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోని రోడ్డు బాగు చేయాలని వాహనదారులు, భక్తులు కోరుతున్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా..!

**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలి.**
**ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి.**
**సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి**
**హుస్నాబాద్ ఎసిపి , సాధారపు సదానందం**

**హుస్నాబాద్, జులై 21 (తెలంగాణ పత్రిక):**గంజాయి మరియు ఇతరత్రా మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణచివేస్తామని హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధారపు సదానందం అన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని పోలీసులు హుస్నాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో పోలీసులు పర్యటించి స్థానిక సమాచారాన్ని



సేకరించాలని ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు.

# కాంగ్రెస్ గెలిచింది... తెలంగాణ ఆగమైంది

**- పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 21 (తెలంగాణ పత్రిక):**అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గెలిచింది, ఇప్పుడు తెలంగాణ ఆగమైందని మాజీ మంత్రి, స్థానిక తన్నీరు ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట రూరల్ మండల ముఖ్య నాయకుల మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు.రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. రూ. 2లక్షల రుణమాఫీ చేస్తానని యాభై శాతం చెయ్యలేదని, 50వేలు, లక్ష, రెండు లక్షలోపు వాళ్లకు కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదు, పైగా నిబంధనల పేరుతో 2లక్షల పింఛన్ లను తొలగించారని ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి..12వేల ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశాడని, ఎన్నికల ముందు రేవంత్ మాటలు నమ్మతలేరని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించాడన్నారు. ఇప్పుడు రేవంత్, రాహుల్ గాంధీలు గన్ మెన్ లు లేకుండా అశోక్ నగర్ రావాలని కోరారు. ఫీజ్ రియంబర్స్ మెంట్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడదల చేయలేదు.. దింతో విద్యార్థులు పై చదువులు చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారని,కొందరు విద్యార్థులు చదువు మానేసే పరిస్థితులు వచ్చిందన్నారు. మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలు,



కల్యాణ లక్ష్మికి లక్షతో పాటు తులం బంగారం, కెసిఆర్ కిట్టు... ఇలా అన్నీ పథకాలు బందు చేసి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలి..? ఒక్క హామీని నెరవేర్చలేని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో ఏం చెప్పి ఓటు అడుగుతుందని ప్రశ్నించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరం కూలిందని ప్రచారం చేయడం నిజంగా సిగ్గుచేటన్నారు.



కాళేశ్వరం కూలితే ఇప్పుడు రంగనాయక సాగర్ కు వచ్చే నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. కాలువల ద్వారా నీలిచ్చి కడుపు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆరు గంటల కరెంటును 24 గంటల కరెంటుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు 11 సార్లు రైతుబంధు వేశారని, కేసీఆర్ రైతును రాజు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా ఎన్నికలు ఉన్నప్పుడే రైతుబంధు వేస్తున్నారని అన్నారు. మనమంతా కుటుంబ సభ్యులం.., ఒక కుటుంబంలా కలిసికట్టుగా పని చేద్దాం... ఎట్లుండే తెలంగాణ ఎట్లా అయింది అనేది గ్రామ స్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా చర్చలు పెట్టి వివరించాలని సూచించారు. మీ గ్రామాల్లోకి వచ్చే సమన్వయకర్తలను సమన్వయం చేసుకొని పని చేయాలని, మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం, నా కోసం పనిచేసిన వాళ్లను కాపాడుకుంటానని... వచ్చేది మన ప్రభుత్వ మేనని, మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.

# ప్రభుత్వ వసతి గృహాలపై అధికారుల పర్యవేక్షణ లోపం..?

**అధ్వానంగా మారిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలు.**
**స్థానికంగా ఉండని వార్డెన్లు,ప్రిన్సిపాల్ లు, విద్యార్థుల బాగోగులు పట్టించుకోరు.**
**పర్యవేక్షణ లోపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న విద్యార్థులు**

**హుస్నాబాద్, జూలై 21 (తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని, అలాగే వసతి గృహ వార్డెన్లు,గురుకుల మరియు గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ లు స్థానికంగా ఉండకపోవడంతో వారిపై శ్రద్ధ చూపించకపోవడంతో విద్యార్థులు ఇష్టమైన రీతిలో బయట తిరుగుతూ వివిధ కారణాలతో ఆత్మహత్యాయత్నాలకు కూడా ప్రయత్నిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ఇలాంటి సంఘటన స్థానిక హుస్నాబాద్ పట్టణం లోని బీసీ హాస్టల్ లో చేసుకోవడం స్థానికంగా కలకలం రేపుతుంది. ప్రభుత్వ హాస్టళ్లలో అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని. ముఖ్యంగా, విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత ప్రశ్నార్థకం గా మారుతోంది. అధికారులు సరిగ్గా పర్యవేక్షించకపోవడం వల్ల నాసిరకం ఆహారం, మౌలిక వసతుల లోపం, వైద్య సహాయం




అందకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్యలు: అధికారుల పర్యవేక్షణ లోపం:హాస్టళ్లలో తరచూ తనిఖీలు చేయకపోవడం, అవసరమైన సదుపాయాలు కల్పించకపోవడం, విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం వంటివి జరుగుతున్నాయి. నాసిరకం ఆహారం:గడువు ముగిసిన సరుకులతో ఆహారం తయారు చేయడం, ఆహార పదార్థాల నాణ్యత సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు తరచుగా అస్వస్థతకు గురవుతున్నారు. మౌలిక వసతుల లోపం:ఇరుకు గదులు, సరిపడా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేకపోవడం, విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలున్నాయి. వైద్య సహాయం



అందకపోవడం:కడుపు నొప్పి, జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు సకాలంలో వైద్యం అందడం లేదు. అధికారుల పాత్ర:అధికారులు తరచుగా హాస్టళ్లను తనిఖీ చేయాలి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి, నాణ్యమైన ఆహారం అందించేలా చూడాలి, అవసరమైన వైద్య సహాయం అందించాలి.ఇలాంటి సౌకర్యాలు కల్పించడంపై అధికారులు దృష్టిసాది సాధించవలసిన అవసరం ఉందని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**వాంకిడి జూలై 21 (తెలంగాణ పత్రిక):-** ద్విచక్ర వాహనం అదుపు తప్పి మృతి చెందిన ఘటన వాంకిడి మండలం లో జరిగింది. ఎస్సై ప్రశాంత్ గారు ఇచ్చిన వివరాల ప్రకారం .. వాంకిడి మండలం ఘాట్ జున్ గాం కు చెందిన సంతోష్ ఆదివారం లింగాపూర్ మండలం లో వసతి గృహంలో ఉంటూ చదువుతున్న తన కూతురిని చూసి ,వచ్చేటపుడు తన గ్రామం వద్ద అతను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి రాత్రి కింద పడటం తో అతని తలకు మరియు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడం తో చికిత్స కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సంతోష్ శరీరం చికిత్సకు సహకరించక పోవడం తో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందారని ఎస్సై ప్రశాంత్ గారు పేర్కొన్నారు.

## కొత్త రేషన్ కార్డుదారులు గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి

**హుస్నాబాద్ జులై 21 (తెలంగాణ పత్రిక):** హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు పొందిన వారు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యుత్ అధికారులు తెలిపారు. తమ యొక్క దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ నెంబర్ తదితర వివరాలతో స్థానిక ఎంపీడీవో ఆఫీసులో కానీ టౌన్ లో మున్సిపల్ కార్యాలయాల్లో అప్లోడ్ చేస్తే ఆ వివరాలు విద్యుత్ శాఖకు పంపిస్తారని ప్రాసెస్ పూర్తయితే జీరో బిల్ వస్తుందని అన్నారు సిద్దిపేటలో కొత్తగా 27,648 కొత్త రేషన్ కార్డులు ఉన్నాయని వారందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకానికి అర్హులేనని అన్నారు.వారందరూ తమ పేర్లను నమోదు చేసుకొని ఉచిత విద్యుత్తును వాడుకోవచ్చు అని తెలిపారు.



## వాలీబాల్ విజేతలుగా పెంబట్ల టీం...



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జులై 21:** సారంగాపూర్ మండల కేంద్రంలో ఎస్పీ ఆదేశాల మేరకు మండల స్థాయి వాలీబాల్ పోటీలో ఎస్ఐ గీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో ఫైనల్ విజేతలుగా పెంబట్ల టీం విజయం సాధించారు.కెప్టెన్ పత్తి అంజన్న, వైస్ కెప్టెన్ పురాణం వంశీ, రేవెల్లి విజయ్ కుమార్, పురాణం దుర్గేష్, పత్తి రాజేష్, పస్తం గంగాధర్ లను మండల ప్రజలు ,పోలీస్ బృందం అభినందించారు.

## రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్

**కామారెడ్డి ,జులై 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినారు. కామారెడ్డి లోని స్థానిక మార్కండేయ మందిరం ప్రాంగణంలో రోటరీ గవర్నర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ దృశ్యా, వర్షాకాలం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మెంబర్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా రోటరీ 3150 గవర్నర్ డా॥ ఎస్వీ రాంప్రసాద్ , అసిస్టెంట్ గవర్నర్ డా॥ఎమ్ .జైపాల్ రెడ్డి అధ్యక్షులు శంకర్, కార్యదర్శి కృష్ణ హరి, ట్రెజరర్ రమణ మరియు సభ్యులు రాజనర్సింహారెడ్డి, శ్రీశైలం, నాగభూషణం, కాశీనాథం, కాశినాథ్ రావు, దత్తాద్రి మరియు ఇతర సభ్యులు, చాట్ల రాజేశ్వర్, రాజేందర్, దామోదర్, నరసింహ స్వామి, పూజారులు పాల్గొన్నారు. అందరి సమన్వయంతో మార్కండేయ మందిరంతో పాటు మూడు చోట్ల రాగి, వేప, మేడి, జువ్వి, మర్రి లాంటి మొక్కలు సుమారు వంద నాటామని తెలియజేశారు. వీటిని జాగ్రత్తగా చూసుకుంటూ చక్కటి వృక్షాలుగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.




## కింది బజారులో అంగరంగ వైభవంగా ఆషాడమాసం బోనాల పండుగ



**సంగారెడ్డి జూలై 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .వాణిశ్యం.:** సంగారెడ్డి పట్టణం కింది బజారులో సోమవారం బోనాల వేడుకలు నిర్వహించారు. ఆషాడ మాసం బోనాల పండుగను పట్టణ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా అయినా బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో తయారుచేసి డప్పు వాయిదాలతో, మేళ తాళాలతో, నృత్యాల తో, మహిళలు తలపై బోనాలను ధరించి ఎల్లమ్మ తల్లి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. శ్రావణమాసం కాబట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆరోగ్యాలతో సిరి సంపదలతో, పాడి పంటలతో సుఖసంతోషాలుగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, కొండాపురం జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ ఆవరణలో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థిని ఆత్మహత్య.!?



**చిన్నకోడూరు/సిద్దిపేట, జులై 21 (తెలంగాణ పత్రిక):**విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మ జాలు గ్రామానికి చెందిన దానబోయిన రాజు లక్ష్మీ దంపతులు ఉపాధి కోసం వ్యవసాయం చేసుకుంటూ చిన్నకోడూరులో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్దకూతురు అర్చన సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తుండగా, రెండవ కూతురు అఖిల (18) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. కుమారుడు హరీష్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయ పొలం వద్దకు పోగానే అఖిల ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలువాల్సి ఉన్నది.

# ఉచిత చేతి పంపులు ఏర్పాటు

**సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఏనోష్ కుమార్...**



**తెలంగాణ పత్రిక: జులై 21 ఖమ్మం స్టాపర్/వైరా:**మండల కేంద్రము లో పెద్దరామపురం, పల్లి పాడు, గండుగులపాడు గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యం లో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సోమవారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటంతో ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 2 లక్షల 40 వేల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తెళ్ళ ఎబినేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి,ఏఐసిసి నాయకులు నాచుముత్తు సందర్ రాజు,పాస్టర్ మేడి మేషక్,పౌలు, జకరయ్య,యోహన్, పలువురు పాల్గొన్నారు

# ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన షబ్బీర్ అలీ



**కామారెడ్డి ,జులై 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):**అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే నో న్యూఢిల్లీ లోని ఆయన నివాసంలో కలిసి తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు షబ్బీర్ అలీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటుకు చేయడానికి 20 వేల ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 21:** అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రఫీ 20000 విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి టి పి సి సి అధ్యక్షులు కేశం నాగరాజుగౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నర్సింలు గౌడ్ అన్నమయ్య వెంకటేశు రంగన్న రఫీ బాలయ్య శ్రీనివాసులు మోహన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 21:** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రజా సేవకుడు డాక్టర్ మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా తులసిరాజు యాదవ్ పరమేష్ నల్గొండ శ్రీనివాసులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ప్రజా నాయకుడిగా సేవలందిస్తున్న కర్గే సేవలు నిరంతరమని వారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ బీద బడుగు వర్గాలకు సేవలు అందిస్తున్న మహా నాయకుడు కార్గే అని అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవ చేయాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అబ్బాయిపాలెంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**డోర్నకల్ జులై 21 (తెలంగాణ పత్రిక):**మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో ప్రభుత్వ విప్ ఉపాసభాపతి రామచంద్రనాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి మరిపెడ మండలం అబ్బాయి పాలెం లో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరి ఇంటిదగ్గర వెళ్లి సంక్షేమ పథకాలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందని వారు పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న వారు బోడ గణేష్, బోడగౌరీ ,బోడ వెంకన్న విదికి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో రాయల రవి, బోడ సోముల, ఉపేందర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ప్రతి సమస్య పై సరైన పరిష్కారం చూపాలని ఆదేశం.**
**జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 26 ఫిర్యాదుల స్వీకరణ.**
**సోమవారం ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**
**ఫోన్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు.**

**(తెలంగాణ పత్రిక )అదిలాబాద్ జిల్లా జూలై 21**
:బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ పరిధిలో ఉండే ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ, దాదాపు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను విని వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సమస్యల ను పరిష్కరిం చాలని ఆదేశాలను జారీ చేశారు. పోలీసు ముఖ్య కార్యాలయం లో దాదాపు 26 ఫిర్యాదులు రాగా ఓపికగా సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ వద్దకు వచ్చే ఫిర్యాదులలో భూ సమస్యలలో కుటుంబ సభ్యుల మోసం, నకిలీ రిజిస్ట్రేషన్లు, డబల్ రిజిస్ట్రేషన్ లతో మోసం చేసే వ్యక్తుల పై ఫిర్యాదు లు అందా యని వాటిపై సరైన ఆధారాలతో కేసులను నమోదు చేయాలని తెలిపారు. తదుపరి జిల్లాలో వివిధ కారణాలతో పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులపై మరియు భార్యాభర్తల సమస్యలపై మరియు కుటుంబ కలహాలు, తండ్రి కొడుకుల సమస్యల ఫిర్యాదులు, వడ్డీ వ్యాపారుల సమస్యలు, భూ సమస్యలు వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీకి ప్రజలు సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు సమర్పించవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి వాట్సఅప్ ద్వారా సమాచారం అందించాలంటే లేదా ఫిర్యాదు చేయాలంటే 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరిక**
**జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**



**జమ్మికుంట జూలై 21 (తెలంగాణ పత్రిక):**
నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.నార్కోటిక్ జాగిలం 'లియో'తో జిల్లా కేంద్రంలో తనిఖీలను ముమ్మరం చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో భాగంగా, కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి జమ్మికుంట పట్టణ ఠాణా పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి ప్రాంతాల్లో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ప్రజలు బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కమిషనర్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# కోటగిరిలో టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 21:**కోటగిరి మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ మోరే సులోచన కిషన్ స్వగృహంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బాన్సువాడ నియోజకవర్గ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పైన విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోనైనా కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు. కోటగిరి ఉమ్మడి మండలాలలో ఏ ఇంటిని సందర్శించిన టిఆర్ఎస్ పార్టీ పథకాలు లేని ఇల్లు లేదని కార్యకర్తలకు తెలిపారు. ఉమ్మడి మండలాల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యమత్యంతో కలిసి పని చేస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నుంచి నిలబెట్టిన వారిని అఖండ మెజార్టీతో గెలిపించుకొని పార్టీ సత్తా ఏందో చూపించాలని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కార్యకర్తలే గెలుపు గుర్రాలుగా స్థానిక ఎన్నికల్లో ఉంటారని దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మోరే కిషన్ మాజీ ఎంపీటీసీ ఫరూఖ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ యువ నాయకులు సమీర్, పోతంగల్ మండల నాయకులు సూదం నవీన్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, నాయకులు దిలీప్ పటేల్, తెల్ల అరవింద్, అంబటి గంగా ప్రసాద్, కప్ప సంతోష్, రాజు, విష్ణు, ఆరిఫ్, ఎజాస్ . ముక్తార్, హైమద్, ఆంజనేయులు, ఆయా గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ఆరోపణలు అసత్య ప్రచారాలు చేసిన వారు అడ్రస్ ఎక్కడ

**సోషల్ మీడియాలో ఆరోపణలు-మీడియా ముందు మాత్రం మౌనం! ఆరోపణలు చేసిన వారికి24 గంటలు గడువు ఇచ్చాం.**
**పోచమ్మ దేవాలయం ముందు ప్రజల సమక్షంలో ఆదరలతో ఎదురుగా నిలబడమని స్పష్టంగా ఆహ్వానించాం.**
**అసత్య ప్రచారం చేసిన వారు అడ్రస్ లేరు.**
**మేము ఆధారాలతో వచ్చాం వారి అడ్రస్ ఎక్కడ?**
**మళ్లీ అసత్య అరోపణాలు చేస్తే ప్రజల ముందు కాదు న్యాయస్థానం ముందే సమాధానం చెప్పాల్సి వస్తుందని సవాల్ విసిరిన.**
**10వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్**



**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక :**నర్సంపేట పట్టణ ప్రజలారా, పదో వార్డు కుటుంబ సభ్యులారా! గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా పోచమ్మ దేవాలయ అభివృద్ధిపై తప్పుడు ఆరోపణలు చేసినవారికి, మేమే స్వయంగా 24 గంటల గడువు ఇచ్చాం. పోచమ్మ దేవాలయం ప్రజల సమక్షంలో, ఆధారాలతో ఎదురుగా నిలబడమని స్పష్టంగా ఆహ్వానించాం. మేము వచ్చాం. ఆధారాలతో, దాతల వివరాలతో, లెక్కలతో పోచమ్మ దేవాలయం ప్రజల ముందు నిలబడ్డాం. సోమవారం రోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు వేచి చూశాం. కానీ అనేక ఆరోపణలు చేసిన వారు మాత్రం అడ్రస్ లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. గత పది సంవత్సరాలుగా గుడి అభివృద్ధిని మేము రాజకీయాలకు అతీతంగా, నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహించాం.సోమవారం రోజు మీడియా ముందూ, ప్రజల ముందూ ప్రతీ ఆరోపణకు వివరంగా సమాధానం ఇచ్చాం. కానీ అసత్య ప్రచారం చేసినవారు మాత్రం ఒక్క మాట కూడా చెప్పలేని పరిస్థితిలో మౌనంగా తప్పించుకు న్నారు. ఇకపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు, లేదా దేవాలయాన్ని రాజకీయాల వేదికగా మార్చే ప్రయత్నాలు పునరావృతమైతే వాటిని సామాజికంగా కాదు – చట్టపరంగా, న్యాయస్థాయిలోనే ఎదుర్కోవలసి వస్తుంది. పోచమ్మ గుడి అన్నది ఒక్కరి అధీనంలో ఉండే స్థలం కాదు, అది అన్నివార్డుల ప్రజలందరికీ చెందిన భక్తి స్థలం. రాజకీయాలకు కాదు, ఇది భక్తికి అద్దం పడే స్థానం భక్తి కోణంలో సేవ చేయాలనుకునే వారందరికీ స్వాగతం.కానీ సేవ పేరుతో మళ్లీ అసత్య ఆరోపణలు చేస్తే, ప్రజల ముందూ కాదు –న్యాయస్థానం ముందే సమాధానం చెప్పాల్సి వస్తుంది. ఇట్లు, నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాజీ కౌన్సిలర్ 10వ వార్డు పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ

# ఎసిసి అధ్యక్షులు కర్గే జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి ,జులై 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):** కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆఫీసులో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, చాట్ల వంశీకృష్ణ, పిడుగు మమతా సాయిబాబా, బండారి శ్రీకాంత్, కనపర్తి అరవింద్, యూత్ సభ్యులు, నరసొల్ల మహేష్, మున్నా, పండు శ్రీకాంత్,శశి, శివ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల గెలుపుకు అందరం పాటుపడాలి



**కామారెడ్డి ,జులై 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి కుల బాంధవులు పోటీలో నిలబడి విజయం సాధించుటకు అందరం ఐకమత్యంతో కృషి చేయాలని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బత్తిని సిద్ధ రాములు అన్నారు స్థానిక పద్మశాలి సంఘం ఆలయం ఆవరణలో జరిగిన మండల పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీ పదవీకాలం పూర్తయినందున నూతన కార్యవర్గం ఎన్నిక కోసం సమావేశం కాగా జిల్లా పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐరన్ నరసయ్య ఆధ్వర్యంలో మండల పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సిద్ధ రాములు మాట్లాడుతూ పద్మశాలీలందరం ఐక్యంగా ఉండి దేనికైనా పోరాటానికి సిద్ధంగా ఉండాలని బీసీల కు ఇప్పటి ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు మండల పద్మశాలి సంఘం ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐరన్ నరసయ్య తో పాటు దోమకొండ ముత్యంపేట్ సంగమేశ్వర్ గ్రామాల పద్మశాలి సంఘం ల ప్రతినిధులు పాల్గొన్నారు

దోమకొండ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బత్తిని సిద్ధ రాములు ఉపాధ్యక్షులుగా సిరియాద సిద్ధరాములు సబ్బని జగదీష్ గర్దాస్ నరహరి వంగరి ప్రకాష్ ప్రధాన కార్యదర్శిగా సిరిమల్లె రాజు సహాయ కార్యదర్శులుగా బాల సురేందర్ నాగుల ప్రసాద్ గర్దాస్ రమేష్ రవీందర్ కోశాధికారిగా వెల్దండ రవీందర్ లతోపాటు పదిమంది సలహాదారులను ఎన్నుకున్నారు

# హాస్పటల్,పాఠశాలను సందర్శించిన యువజన అధ్యక్షులు : నరేష్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 21 (తెలంగాణ పత్రిక)** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు అని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలో వారానికి ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త పరీక్షలు వంటివి చేసి వారికి కావలసిన మందులు పంపిణీ చేయాలని డాక్టర్ ప్రియాంక ను కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అదేవిధంగా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించి అనంతరం వంటలను పరిశీలించారు. ప్రతి పది రోజులుకు ఒకసారి మండలంలో వున్న ప్రతి పాఠశాలను సందర్శించి ఏవైనా సమస్యలు వుంటే స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామన్నారు ప్రభుత్వం అందించే ప్రతి పథకం విద్యార్థులకు అందించి నాణ్యతమైన విద్యను వారికి బోధించి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల నాయకులు అహ్మద్ ఖాదర్ అక్బర్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామిక ఏకాదశి రోజున వికాస తరంగిణి వారి శ్రీ విష్ణు పారాయణం



**నర్సంపేట జులై 21 తెలంగాణ పత్రిక :**నర్సంపేట పట్టణంలోని సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు మల్యాల కిరణ్ మయి వినయ్ కుమార్ దంపతుల గృహములో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళ శాషనాలతో శ్రీ లక్ష్మీ అష్టోత్తర విష్ణు సహస్రనామ పారాయణం కామిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వికాస తరంగిణి నర్సంపేట శాఖ మహిళలు సభ్యుల మధ్య నర్సంపేట నడి బొడ్డున పారాయణం మరియు భజన ఘనంగా జరిగింది, ఇట్టి ఆధ్యాత్మిక వేడుకలో అధ్యక్షులు కృష్ణా రావు మాట్లాడుతూ ప్రతి హిందువు ఆధ్యాత్మిక భక్తి ఉద్యమంలో పాల్గొనాలని ఇంటింట భక్తితో దైవ పారాయణం వల్ల మనస్సు శాంతియుతంగా ఉంటుందని, కార్యదర్శి రంగనాథ స్వామి మాట్లాడుతూ ఉపవాసం ఆషాఢ మాసములో కృష్ణ పక్ష ఏకాదశిని కామిక ఏకాదశిగా జరుపుకుంటారు ఈ ఏకాదశి సమయంలో మనసులో మనం ఏదైనా కోరికలు కోరుకుంటే కచ్చితంగా నెరవేరుతాయని చాలా మంది నమ్ముతారు. ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండటం వల్ల తాము చేసిన పాపాల నుండి విముక్తి లభిస్తుందని భావిస్తారు. కామిక ఏకాదశి రోజు పాలు ఇచ్చే గోవును, దూడ మరియు గ్రాసములతో కలిపి దానం చేయటం వలన సమస్త దేవతల ఆశీర్వాదం పొందుతారని తాము చేసిన పాపాల నుండి విముక్తి లభిస్తుందని భావిస్తారు. కామిక ఏకాదశి రోజు పాలు ఇచ్చే గోవును, దూడ మరియు గ్రాసములతో కలిపి దానం చేయటం వలన సమస్త దేవతల ఆశీర్వాదం పొందుతారు. లేత తులసి దళములతో చేసే శ్రీమన్నారాయణుని ఆరాధన గత జన్మ పాపాలను కూడా తొలగించివేస్తుంది. కామిక ఏకాదశి రోజున తులసి మొక్కను ఆరాధిస్తే కూడా పాపములు తొలగిపోతాయని చెప్పారు ఆతిధ్యం ఇచ్చిన మల్యాల కిరణ్మయి వినయ్ దంపతులకు వచ్చిన అందరికి మంగళశశానాలు తెలిపి తీర్థ ఘోస్టి తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది,మహిళలు ఒకరికొకరు కుంకుమ బొట్టు పలకరింపు చేసుకున్నారు. సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు

# కూనంనేని సమక్షంలో నాగారం మాజీ ఎంపీటీసీ బాధవత్ విజయరావు సిపిఐలో చేరిక

**ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే.**
**పార్టీ శ్రేణులు భాద్యతాయుతంగా పనిచేయాలి.**
**సమస్యల పరిస్కారమే సిపిఐ అజెండా.**
**ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.**
**కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 21 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం సిపిఐ: ఆఫీస్ శేషగిరి భవన్లో పాల్వంచ మండలం నాగారం. బొజ్జ తండా కి చెందిన. మాజీ ఎంపిటిసి బాదావత్ విజయరావు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో సోమవారం సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాధమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించిన ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి.. ఎస్.కె. సాబీర్ పాషా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు నాయకులు మన్నెం వెంకన్న, , శనగారపు శ్రీనివాసరావు, ,బానోత్ రంజిత్, బాణాత్ రవి, చంచలపురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జనసంచారంలోకి వచ్చిన కొండచిలువ భయాందోళనలలో గ్రామస్తులు





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా 21:** పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామంలో పెళ్లూరి కృష్ణయ్య రాత్రి భోజనం చేసి 10 గంటల సమయంలో వరండాలో వ డు కో న్నా డు. తెల్లవారుజామున 3:45 గంటల సమయంలో కుక్కలు అరుస్తున్న శబ్దానివిని లేచి పడుకున్న పరుపులో ఏదో కదులుతున్నట్లు గ్రహించి చూడగా పరుపులో పక్కనే కొండచిలువను చూసి వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు చీర్ల, కృష్ణసాగర్ కి సమాచారం ఇవ్వడం జరిగింది వెంటనే స్నేక్స్ సొసైటీ బృందం చెలిమిళ్ళ గ్రామం కృష్ణయ్య ఇంటికి చేరుకొని ఇంటి మెట్ల కింద దాగి ఉన్న కొండచిలువను సురక్షితంగా బంధించిన కొండచిలువను ఫారెస్ట్ అధికారుల సమక్షంలో సురక్షితమైన అడవి ప్రాంతంలో వేడిలివేస్తాం అన్ని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణసాగర్ మాట్లాడుతూ గ్రామస్తులకు ఎవరికైనా ఏ పాములు, వన్యప్రాణులు కనబడినతే వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్, సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్, అవినాష్ , గ్రామస్తులు పాల్గొన్నారు

# కన్యకా పరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్యులు



**కామారెడ్డి, జులై 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా బీబీ ఎట మండల కేంద్రంలో నూతనంగా ప్రతిష్టిం చబడిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి ఈ రోజు ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజారి మనోజ్ పాండే ఆధ్వర్యంలో అమ్మవారు శాఖంబరి రూపంలో దర్శన భాగ్యం చేసుకున్నారు,లలిత సహస్ర నామాలు హను మాన్ చాలీసా పారాయాణాలు పటించారు

# కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలి

**జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్**



**కామారెడ్డి, జులై 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కల్తీకల్లు విక్రయిస్తున్నారని గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం మాఫియా కు తలోగ్గి కులవృత్తిని నిర్వీర్యం చేయవద్దన్నారు. కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఐదు ఎకరాల స్థలం,డ్రిప్ సౌకర్యం కల్పించి ఈత చెట్లను పెంచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్ , బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్,బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 21 తెలంగాణ పత్రిక:** భార్యతో గొడవపడి తీవ్ర మనస్థాపానికి గురై సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పు కుమార్ గత రెండు సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్ వచ్చారు శంషాబాద్ మండలంలోని ముచ్చంతల్ స్టాచ్యు ఆఫ్ ఈక్వాలిటీ వద్ద కుకింగ్ మాస్టర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండగా గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా పప్పు కుమార్ తీవ్ర మనస్థాపానికి గురై మదనపల్లి పాత తండాలోని అద్దెకుంటున్న ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కూసుమంచి, జులై 21 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జి.. తుంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్లో ఈ కార్యక్రమం జరిగింది, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన (23,0000) లక్షలు విలువగల 77 మంది సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులను మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తంబురు దయాకర్ రెడ్డి తో పాటుగా, కూసుమంచి కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ మండల నాయకులు బజ్జూరు వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ రామ సహాయం వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ సెట్ రామ్ నాయక్, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కొండా మహిపాల్, అర్వపల్లి జనార్దన్, భారీ వీరభద్రం, చెన్ను వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మాజీ సర్పంచ్ సారబుడ్ల నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన తంబూరి దయాకర్ రెడ్డి

**కూసుమంచి, జులై 21 ( తెలంగాణ పత్రిక ) :**కూసుమంచి మండలంలోని గురువాయి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సారాబుడ్ల నారాయణరెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి వారి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. నారాయణరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు లోటు అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బానోత్ శ్రీను, ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకెన వాసు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బారి శ్రీను, జనార్దన్ గౌడ్, నాగయ్య, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# కల్తీ మద్యం తయారీ ముఠా అరెస్ట్

**ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాలకు కల్తీ మద్యం సరఫరా -**





**మేళ్ళ చెరువు : జూలై 21 :**కల్తి మద్యం తయారీ ముఠాను సోమవారం రామాపురం గ్రామంలో ఒక షెడ్ లో కల్తీ మద్యం తయారు చేస్తుండగా ముఠా ను స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సాయంతో అరెస్టు చేసి వారి వివరాలను వెల్లడించారు మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్, సూర్యప్రకాష్ ల ఇంట్లో మరియు వారి షెడ్ లో తనిఖీ చేయగా సుమారు 832 లీటర్ల స్పిరిట్, మరియు ఖాళి బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి కాప్స్ బిగించి నకిలీ లేబుళ్ల ని అతికించి అమ్మే ప్రయత్నం చేస్తుండగా హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరిండెంట్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలిసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల లో స్వాధీనం చేసుకున్న 832 లీటర్ల స్పిరిట్, 326 లీటర్ల బ్యాటిల్ లో నింపబడిన 38 కాటన్ ల ఎంసి విస్కీ బాటిల్, నకిలిలేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.